తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
శుక్రవారం
20 ఫిబ్రవరి 2026
పేజీలు : 13
Follow :

# గిరిజనులకు, లంబాడాలకు ప్రభుత్వం అండ

### మెదక్ ఏంఎల్ఏ డా: మైనంపల్లి రోహిత్ రావు






మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 19 (జనం సాక్షి): గిరిజనులకు,లంబాడాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని మెదక్ ఏం ఎల్ ఏ డా: మైనంపల్లి రోహిత్ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్‌లు అన్నారు. మెదక్ జిల్లా కేంద్రంలోని దుర్గా మీరా కాలనీలో బంజారాలకు కేటాయించిన స్థలంలో సంత్ సేవాలాల్ 287 వ జయంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పాల్గొనగా,మెదక్ పట్టణంలో సేవాలాల్ జయంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

ఈ సందర్భంగా మెదక్ శాసన సభ్యులు మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ.. ఆదివాసీలకు,గిరిజనులకు, లంబాడాలకు ఇందిరమ్మ రాజ్యం లోని ప్రభుత్వం అండగా ఉంటుందని , మెదక్ నియోజకవర్గంలోని తండాల్లోని వివిధ రోడ్ల మరమ్మత్తుల కోసం రూ 8 కోట్లు ఖర్చు చేసి అబివృద్ధి పనులు చేశామన్నారు. మరింత గిరిజనుల, లంబడాల అభివృద్ధి కోసం పనిచేస్తున్నారు. లంబాడా వేషధారణలో విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమాదేవి, గిరిజన సంక్షేమ అధికారి నీలిమ, సద్గురు సేవాలాల్ పూజారులు తదితరులు పాల్గొన్నారు.,మున్సిపల్ చైర్మన్ కనుగుల రాధిక భూపతి రాజ్, వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, గిరిజన సంక్షేమ అధికారి నీలిమ ,కల్కి మహరాజ్,భిక్షూ మహరాజ్,కౌన్సిలర్ సంధ్య, చంద్రం,గోపాల్ నాయక్,కిషన్,దేవుల, హీరాలాల్, అశోక్,శ్రీను నాయక్,రవీందర్ పాల్గొన్నారు.



# హిందూ సామ్రాజ్య పరిరక్షకుడు చత్రపతి శివాజీ

### చత్రపతి శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎంపీ రఘునందన్ రావు

సదాశివపేట ఫిబ్రవరి 19(జనం సాక్షి) హిందూ సామ్రాజ్య పరిరక్షకుడు ఛత్రపతి శివాజీ అని అన్నారు. సదాశివపేట మండలం నాగ్సన్ పల్లి గ్రామంలో హిందూ సామ్రాట్ చత్రపతి శివాజీ విగ్రహాన్ని ఎంపీ రఘునందన్ రావు గురువారం ఆవిష్కరించారు.

ఎంపీ మాట్లాడుతూ శివాజీ చూపిన ధైర్యం పరిపాలన దక్షిత, మొగులులు భారతదేశ పై దండెత్తి హిందూ సమాజాన్ని నాశనం చేస్తున్న తరుణంలో చత్రపతి శివాజీ తల్లి జీజాబై హిందూ ధర్మ పరిరక్షణ కోసం తన కొడుకుని దేశాన్ని రక్షించమని చెప్పిన మహోన్నతమైన గొప్ప తల్లి జీజ బై అన్నారు. బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల మాణిక్ రావు, బిజెపి మండల అధ్యక్షుడు కర్ణం ఆదిత్య, గ్రామ సర్పంచ్ కాశీపురం రవి, మాజీ సర్పంచ్ లక్ష్మి చంద్రశేఖర్,గ్రామ ఉప సర్పంచ్,వార్డు సభ్యులు,బిజెపి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లు భారత్ , హరీష్ గ్రామ యువకులు,బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజాపూర్‌లో స్థలమిస్తారా.. రంగారెడ్డి గూడలో కట్ట మంటారా ?

### బీఆర్ఎస్ నేతలకు వారం గడువిస్తున్నా..
### గడువు లోపుగా స్థలాలపై స్పష్టత ఇవ్వాలి
### గతంలో చెప్పినట్లుగా 2000 గజాల జాగా ఎక్కడ
### లేకపోతే ఎమ్మార్వో, ఎంపీడీఓ, పోలీస్ స్టేషన్లను రంగారెడ్డి గూడలో కడతా



రాజాపూర్, ఫిబ్రవరి 19,(జనంసాక్షి) : మండల కార్యాలయాలను కట్టడానికి రాజాపూర్‌లో స్థలం ఇవ్వకపోతే వాటిని తన స్వగ్రామం రంగారెడ్డి గూడలో ఉన్న ఆలయ భూమిలో నిర్మిస్తానని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి స్పష్టం చేసారు. గురువారం రాజాపూర్ మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో కొత్తగా మంజూరైన గ్రామైక్య మహిళా సంఘాల భవనాల నిర్మాణాలకు ఆయన శంఖుస్థాపన చేసారు. ఈ సందర్భంగానే అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ, తాను కూడా రాజాపూర్ మండలానికి చెందిన వాడినేనని, రాజాపూర్ మండల కేంద్రంలోనే మిగతా5లో



# ఇటిక్యాల పాడు స్టేజ్ దగ్గర బస్సు బోల్తా..

### - పలువురికి గాయాలు



అల్లంపూర్ ఫిబ్రవరి 19. (జనం సాక్షి) : ఉండవెల్లి మండలం ఇటిక్యాలపాడు స్టేజి దగ్గర నేషనల్ హైవే-44 (ఎన్‌హెచ్-44) బస్సు అదుపు తప్పి బోల్తా పడింది. హైదరాబాద్ నుంచి అనంతపురం వెళ్తున్న ఈ బస్సు రోడ్డు పక్కన ఉన్న గుంటలో పడటంతో 20 మంది ప్రయాణికులకు గాయాలు కాగా నలుగురు పరిస్థితి విషమంగా ఉంది. గాయపడినవారిని 108 అంబులెన్స్‌ల ద్వారా కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# క్రీడలతోపాటు చదువులో రాణించాలి



### జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

ఊర్కొండ ఫిబ్రవరి 19, (జనం సాక్షి) రాష్ట్రస్థాయి దివ్యంగా క్రీడలో సత్తా చాటిన నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలంలోని బొమ్మరాశి పల్లి గ్రామానికి చెందిన గోవిందు విజయ్ యాదవ్ కుమారుడు గోవింద తులసీదర్ ని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ , జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ అభినందించారు. గ్రామానికి చెందిన యువకుడు రాష్ట్రస్థాయి క్రీడలలో సత్తా చాటడంతో మండల, గ్రామలకు చెందిన పలువురు అభినందించారు.



## నాగర్ కర్నూల్ మండలం శ్రీపురం గ్రామం లో ఘనంగా ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభం

**పేదల సొంతింటి కల సాకారం - ప్రభుత్వం కట్టుబడి ఉంది**

**ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి**

నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 19 (జనంసాక్షి)
నాగర్ కర్నూల్ మండలంలోని శ్రీపురం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను గురువారం నాడు నాగర్ కర్నూల్ శాసనసభ్యులు కూచుకుల్ల రాజేష్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లబ్ధిదారులతో మాట్లాడి, ప్రభుత్వం పేదల గృహా వసరాలను తీర్చేందుకు కట్టుబడి ఉందని తెలిపారు. ప్రతి అర్హుడికి గౌరవ ప్రదమైన నివాసం కల్పించడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల ద్వారా అనేక కుటుంబాలు సొంత ఇంటి కలను సాకారం చేసుకున్నాయని ఆనందం వ్యక్తం చేశారు. అలాగే గ్రామ అభివృద్ధికి అవస రమైన రహదారులు, తాగునీరు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలను కూడా దశలవారీగా అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలను తెలుసుకుని వెంటనే పరిష్కరించే దిశగా పనిచేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గీతా నరసింహ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, గ్రామ పెద్దలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## దేవాలయ అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తా

**- ఎమ్మెల్యే డాక్టర్ రాజేశ్ రెడ్డి**



నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 19 (జనంసాక్షి): మండల పరిధిలోని కుమ్మెర గ్రామంలో వెలసిన శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయంలో నిర్వహించిన శివ పార్వతుల కళ్యాణ మహోత్సవానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా వేద పండితుల ఆశీర్వాదం అనంతరం ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి గతంలో నిధులను మంజూరు చేయడం జరిగిందని. రాబోయే రోజులలో కూడా ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేయడంతో పాటు గ్రామ అభివృద్ధికి నిరంతరం పాటుపడతానని తెలిపారు. ఈ పూజా కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు, సర్పంచ్ తుకారాం రెడ్డి నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రకృతి ఒడిలో ఎర్రని అందం.. విరబూసిన మోదుగ

**పొలాల్లో పరుచుకున్న అగ్ని పుష్పాల అందం**

జడ్చర్ల, ఫిబ్రవరి 19 (జనంసాక్షి):



వసంత కాలం రాకతో ప్రకృతి సరికొత్త పుంతలు తొక్కుతోంది. పచ్చని పొలాల మధ్య ఎర్రని రంగుతో మెరుస్తూ అడవి జ్వాల అని పిలవబడే మోదుగ పూలు ఇప్పుడు కనువిందు చేస్తున్నాయి. మున్సిపాలిటీ పరిధిలోని కావేరమ్మపేట శ్రీ బంగారు మైసమ్మ తల్లి దేవాలయం వెనుక ఉన్న పచ్చని పొలాలు ఇప్పుడు ఒక అద్భుతమైన చిత్రపటంలా కనిపిస్తున్నాయి. ఎటు చూసినా విరబూసిన మోదుగ పూల సోయగం చూపరులను కట్టిపడేస్తోంది. ప్రకృతి మధ్యలో రగులుతున్న సెగలా కనిపిస్తున్న ఈ మోదుగ పూల ఎరుపు రంగు అందరినీ మైమరిపిస్తోంది. ఈ మనోహరమైన దృశ్యాలను తమ కెమెరాల్లో బంధించడానికి ప్రకృతి ప్రేమికులు అక్కడికి చేరుకుంటున్నారు. కేవలం అందానికే కాకుండా మన సంప్రదాయంలోనూ మోదుగ పూలకు ప్రత్యేక స్థానం ఉంది. పూర్వం ఈ పూల నుండి తీసిన రంగుతోనే సహజ సిద్ధమైన హోలీ రంగులను తయారు చేసేవారు. ఆయుర్వేదంలో కూడా చర్మ వ్యాధుల నివారణకు ఇవి దివ్యౌషధంగా పనిచేస్తాయి. వేసవి తాపాన్ని సైతం తట్టుకుంటూ పర్యావరణానికి కొత్త శోభను ఇచ్చే ఈ మోదుగ పూల అందాలను ఆస్వాదించాలంటే ఒక్కసారి వెళ్లి చూడాల్సిందే.

# మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లకు ఘన సన్మానం



అల్లంపూర్ ఫిబ్రవరి 19 (జనం సాక్షి)
ఐజ.మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా, నేడు మున్సిపల్ కార్యాలయంలో వారిని ఐజ ప్రైవేట్ పాఠశాలల యాజ మాన్యాల సంఘం ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ సి.ఎం. సురేష్, వైస్ చైర్మన్ మాల నరసింహులు యూనియన్ సభ్యులు పుష్ప గుచ్ఛాలతో అభినందించి, శాలువాతో ఘనంగా సన్మానించారు. పట్టణ అభివృద్ధిలో, విద్యా వ్యవస్థ బలోపేతంలో తమ వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని ఈ సందర్భంగా వారికి.తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐజ ప్రైవేట్ స్కూల్స్ యూనియన్ నాయకులు, ఇతర సభ్యులు పాల్గొని నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.




## హెచ్ఐవి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాలి

**హెచ్ఐవి నివారణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి**

**జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కే .రవికుమార్**

నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 19 (జనంసాక్షి):
నాగర్ కర్నూల్ హెచ్ఐవి నివారణ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, హెచ్ఐవి స్క్రీనింగ్ పరీక్షలు ఎక్కువగా నిర్వహించాలని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. రవికుమార్ తెలిపారు. గురువారం నాడు నాగర్కర్నూల్ జిల్లా కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో ఐసిటిసి కౌన్సిలర్ లకు, ఎన్జీవో ఆధ్వర్యంలో పనిచేస్తున్న ఔట్రీచ్ వర్కర్స్, లింక్ వర్కర్స్, టి ఐ వర్కర్స్ కి జాతీయ ఎయిడ్స్ నియంత్రణ కార్యక్రమం పై సమీక్షా సమావేశం డిఎంహెచ్ ఓ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ మాట్లాడుతూ అన్ని ఆరోగ్య కేంద్రాలలో ప్రతి గర్భవతికి హెచ్ఐవి స్క్రీనింగ్ పరీక్షలు తప్పకుండా నిర్వహించాలని, ఒకవేళ గర్భవతి పాజిటివ్‌గా నిర్ధారణ అయితే ఏ ఆర్ టి మందులు వాడడం ద్వారా జన్మించే శిశువులకు హెచ్ఐవి వ్యాప్తిని అరికట్టగలమని తెలియ జేశారు. జిల్లాలోని అన్ని జాతర్లలో హెచ్ఐవి /ఎయిడ్స్ నివారణ పై అవగాహన శిబిరాలు నిర్వహించి, తప్పకుండా ఎస్ఐవి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాలి. రోగులు తప్పకుండా మందులు వేసుకునే విధంగా ఫాలో అప్స్ చేయాలని సిబ్బందికి సూచించారు. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతంలో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటుచేసి హెచ్ఐవి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి, అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దిశా సిపిఎం జ్యోతి, సి ఎస్ ఓ రవీందర్ రెడ్డి, డియండీవో సాయి కుమార్, స్వచ్ఛంద సంస్థల పీడీలు, ఓ ఆర్ డబ్ల్యు లు, లింక్ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీలలో ఉత్తమ ప్రతిభను కనబరచాలి

**జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు**




గద్వాల నడిగడ్డ,ఫిబ్రవరి 19 (జనం సాక్షి);
రాష్ట్రస్థాయి సి.యం కప్ పోటీలలో క్రీడా స్ఫూర్తితో పాల్గొని,కష్టపడి ఉత్తమ ప్రతిభ కనబరచాలని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు ఆకాంక్షించారు. గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి సి.యం. కప్ పోటీలకు హాజరయ్యే జిల్లా క్రీడాకారుల బృందాన్ని ఐడీఓసీ ఆవరణంలో గురువారం అదనపు కలెక్టర్ జెండా ఊపి బస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ, మండల,జిల్లా స్థాయిలో విజయం సాధించిన క్రీడాకారులను అభినందిస్తూ,రాష్ట్ర స్థాయిలో కూడా ఉత్తమ ప్రతిభ కనబరచి జిల్లాకు మంచి గుర్తింపు తీసుకురావాలనన్నారు. క్రీడల ద్వారా క్రీడా స్ఫూర్తి పెంపొందుతుందని,గెలుపు మాత్రమే లక్ష్యం కాకుండా పాల్గొనడం కూడా ముఖ్యమని తెలిపారు. ఓటమికి భయపడకుండా నిరంతరం ప్రయత్నం చేయాలని,



ప్రయత్నమే విజయానికి మార్గమని అన్నారు. పోటీలకు హాజరయ్యే క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వసతి, భోజనం వంటి అవసరమైన సౌకర్యాలు అందుబాటులో ఉండేలా నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని అన్నారు. సుమారు 400 మంది క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీలకు బయలుదేరుతున్నట్లు తెలిపారు.వారు రాష్ట్రస్థాయి పోటీలలో ప్రతిభ కనబరచి విజయాలను సాధించాలన్నారు. జిల్లా క్రీడా అధికారి కృష్ణయ్య, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

## 20న జాబ్ మేళా

**జిల్లా ఉపాధికల్పన అధికారి ఎన్.శ్రీ చరణ్ దీప్**



గద్వాల నడిగడ్డ,ఫిబ్రవరి 19 (జనం సాక్షి);
జిల్లాలో నిరుద్యోగ యువతకు ఈ నెల 20 న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధికల్పన అధికారి ఎన్.శ్రీ చరణ్ దీప్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని నిరుద్యోగ యువతకు శిక్షణతో పాటు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో జిల్లా ఉపాధికల్పన శాఖ ఆధ్వర్యంలో జాబ్ మేళాను నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధికల్పన అధికారి ఎన్. శ్రీ చరణ్ దీప్ తెలిపారు.ఈ జాబ్ మేళా జనవరి 20వ తేదీన ఉదయం 11.00 గంటలకు గద్వాల కలెక్టరేట్‌లోని ఐ.డి.ఓ.సి., ఎఫ్--30/1 సమావేశ మందిరంలో నిర్వహించబడుతుందని ఆయన పేర్కొన్నారు. జాబ్ మేళాలో పాల్గొనే అభ్యర్థులు 18 నుంచి 35 సంవత్సరాల వయస్సు కలిగి ఉండి,ఎస్ ఎస్ సి, ఇంటర్, ఏదైనా డిగ్రీ అర్హత కలిగి ఉండాలని సూచించారు.జాబ్ మేళాలో ఎంపికైన అభ్యర్థులకు ముందుగా అవసరమైన శిక్షణను అందించి,అనంతరం గద్వాల,ఐజ, కర్నూల్, మహబూబ్‌నగర్ ప్రాంతాల్లోని వివిధ కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు కల్పించబడతాయని ఆయన వివరించారు.ఈ జాబ్ మేళాలో పుష్కల్ ఆగ్రోటెక్ లిమిటెడ్,కాసం ఫ్యాషన్స్ గద్వాల,పి.ఎం.కె.కె. గద్వాల,ఉన్నతి ఫౌండేషన్,శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీలు పాల్గొంటున్నాయని తెలిపారు.కావున జిల్లాలోని అర్హత కలిగిన నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# వనపర్తి డాగ్ స్క్వాడ్‌కు కొత్త ట్రాకర్ శునకం మాయ చేరిక : జిల్లా ఎస్పీ

వనపర్తి బ్యూరో ఫిబ్రవరి19 జనంసాక్షి
వనపర్తి జిల్లా పోలీసు విభాగానికి భద్రతా పరంగా మరింత బలాన్ని చేకూర్చే దిశగా, దొంగతనాలు, హత్య కేసుల విచారణలో కీలక ఆధారాలను వెలికితీయగల ట్రాకర్ శునకం మాయ నూతనంగా వనపర్తి పోలీసులో చేరినట్లు జిల్లా ఎస్పీ సునిత రెడ్డి తెలిపారు.

8 నెలలపాటు ప్రత్యేక ,కఠిన శిక్షణను పూర్తి చేసుకున్న డాగ్ హాండ్లర్ కానిస్టేబుల్ దేవ్యానాయక్, గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ సునీత రెడ్డి,ని మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్ సమీపంలోని పోలీస్ డాగ్ ట్రైనింగ్ సెంటర్, ఐఐటీఏ మోహినాబాద్‌లో నిర్వహించిన శిక్షణలో ట్రాకర్ శునకం మాయ ప్రదర్శించిన సామర్థ్యాలు, ఫీల్డ్‌లో దాని పనితీరు తదితర అంశాలను ఎస్పీ కి శిక్షణ కాలంలో మాయ అనుమానాస్పద వస్తువుల గుర్తింపు, నేరస్థుల అడుగుజాడల పసిగట్టడం, క్లిష్ట పరిస్థితుల్లో సమర్థవంతమైన విధి నిర్వహణలో విశేష ప్రావీణ్యం సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో జరిగే దొంగతనాలు, హత్య కేసుల దర్యాప్తులో ట్రాకర్ శునకం మాయ కీలక పాత్ర పోషిస్తుందని నేరస్థలంలో నేరస్థుల అడుగుజాడలను పసిగట్టి, దర్యాప్తుకు స్పష్టమైన దిశానిర్దేశం అందించడంలో ట్రాకర్ సమర్థవంతంగా పనిచేస్తుందని నేరాన్ని కేవలం విచారణతోనే కాదు, ఆధారాలతోనే చేదించాలి. ఆ ఆధారాలను పసిగట్టే నిశ్శబ్ద యోధులే ఈ ట్రాకర్ శునకం అని ఎస్పీ స్పష్టం చేశారు.



జిల్లాలో శాంతి భద్రతలను మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, సీసీటీవీ నిఘా వ్యవస్థలతో పాటు శునక దళం సేవలను సమన్వయంతో వినియోగించనున్నట్లు తెలిపారు.
ప్రజల ప్రాణాలు మరియు ఆస్తుల రక్షణే పోలీసుశాఖ యొక్క ప్రధాన బాధ్యతని ప్రజలు కూడా పోలీసులకు సహకరించి, అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలను వెంటనే సమీప పోలీసు అధికారులకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. నూతనంగా చేరిన ట్రాకర్ శునకం మాయ తో వనపర్తి జిల్లా పోలీసు విభాగం మరింత అప్రమత్తంగా, సమర్థవంతంగా సేవలు అందించేందుకు సిద్ధంగా ఉందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు,ఎస్పీ,వీరారెడ్డి, రిజర్వ్ ఇన్స్పెక్టర్, అప్పలనాయుడు, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.



# గృహ ప్రవేశానికి హాజరైన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

వనపర్తి బ్యూరో ఫిబ్రవరి 19 జనంసాక్షి
వనపర్తి మండలం,చిమనగుంటపల్లి గ్రామానికి చెందిన,బిఆర్ఎస్ పార్టీ నాయకులు గువ్వలి రాజు తమ్ముడు గువ్వల వెంకటీ నూతన గృహ ప్రవేశానికి హాజరైన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. మాజీ మంత్రి వెంట మండల పార్టీ అధ్యక్షులు కే మాణిక్యం,వనం రాములు, శంకర్ నాయుడు, చిట్యాల రాము, మన్యం, వేణు,వడ్డె రమేష్,మధు, రఘు, ధర్మ శాస్త్రి, మందాపురం రాజు,గొల్ల భగవంతు,వాకిటి నారాయణ,బాబు,విష్ణు వర్ధన్ గౌడ్, సత్యనారాయణ చారి,ఆటో రాము తదితరులు పాల్గొన్నారు. మృతదేహానికి నివాళులు అర్పించిన మాజీ మంత్రి వనపర్తి మండలం,చిమనగుంటపల్లి గ్రామానికి చెందిన, బీఅర్ ఏస్ పార్టీ నాయకులు సతీష్ తండ్రి అర్జునయ్య అనారోగ్యశీ వల్ల, తుది శ్వాస విడిచారు. వారి నివాసానికి మాజీ మంత్రి సింగిరెడ్డీ నీరంజన్ రెడ్డి, వెళ్లి భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి మనో ధైర్యాన్ని ఇచ్చారు. మాజీ మంత్రి వెంట మండల పార్టీ అధ్యక్షులు కే మాణిక్యం,వనం రాములు, శంకర్ నాయుడు, చిట్యాల రాము, మన్యం, వేణు,వడ్డె రమేష్,మధు, రఘు, ధర్మ శాస్త్రి,మందాపూరం రాజు , గొల్ల భగవంతు, వాకిటి నారాయణ, బాబు, విష్ణు వర్ధన్ గౌడ్, సత్య నారాయణ చారి, ఆటో రాము, తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయుల పనితీరుపై విద్యా కమిషన్ సభ్యులు ఆగ్రహం

## డీఈవో ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో విచారణ



మిడ్జిల్. ఫిబ్రవరి 19 (జనం సాక్షి) మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల పనితీరుపై తెలంగాణ రాష్ట్ర విద్య కమిషన్ సభ్యులు చారకొండ వెంకటేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. వివిధ పత్రికలలో వచ్చిన ఉపాధ్యాయుల దావతులు. విద్యార్థుల వెట్టిచాకరి. అనే కథనాలతో వివిధ పత్రికలలో ప్రచురించిన వార్తలకు స్పందించి. విద్యా కమిషన్ మెంబర్ వెంకటేష్. మిడ్జిల్ జెడ్ పి హెచ్ ఎస్ హై స్కూల్ ను ఆకస్మిక తనిఖీ చేశారు. ఉపాధ్యాయుల. పనితీరుపై పాఠశాలలో చదువుతున్న విద్యార్థి.విద్యార్థులను. తరగతి గదిలో విలేకరుల. గ్రామ పెద్దల ఆధ్వర్యంలో . అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయతో గ్రామ పెద్దల సమక్షంలో సమావేశం ఏర్పాటు చేసి ఉపాధ్యాయుల. పనితీరు సరిగా లేదని. సూచించారు. ఉపాధ్యాయులను దైవంగా భావించే విద్యార్థుల. మీపై ఆరోపణలు చేస్తున్నారంటే మీ పనితీరు ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల మధ్య . విభేదాలు ఏర్పడి ఒకరికొకరు సహాయ. సహకారాలు. అందించుకోకపోవడంతో విద్యార్థులకు బోధన కరువైందని. ఉపాధ్యాయుల తప్పిదల వలన విద్యార్థుల భవిష్యత్తు నాశనం అయ్యే పరిస్థితులు ఏర్పడుతున్నాయని అన్నారు. విద్యార్థులకు పాఠాలు బోధించే సమయంలో మీరు దావతులకు. విందులకు. వెళ్లడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పాఠశాలలో ఇంగ్లీష్. ఉపాధ్యాయుడు. ఖలీల్ భాషా. ఇన్చార్జి ఎంఈఓ. సరస్వతి. మధ్య పరస్పర విభేదాలతో సమావేశంలో ఇన్చార్జి ఎంఈఓ సరస్వతి పై ఖలీల్ భాష అసభ్యకరమైన పదజాలాలతో ఆరోపణలు చేయడంతో ఇన్చార్జ్ ఎంఈఓ సరస్వతి ఖలీల్ భాష ను కొట్టడానికి ప్రయత్నించగా సాటి ఉపాధ్యాయులు అడ్డుకున్నారు. ఇట్టి విషయంపై విద్యా కమిషన్ సభ్యులతోపాటు. పలువురికి ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ఉపాధ్యాయులతో విద్య కమిషన్ సభ్యులు చారకొండ వెంకటేష్, డిఇఓ ప్రవీణ్ కుమార్ సమావేశం ఏర్పరిచి సర్ది చెప్పడంతో గొడవ ప్రశాంతమైంది. ఇకపై ఇలాంటి పునరావృతం నిర్మొహమాటంగా విధుల నుంచి తొలగించబడతారని హెచ్చరించారు. ఈ సమావేశంలో అధికారులతో పాటు. గ్రామ సర్పంచ్ ఎడ్ల శంకర్. గోద శ్రీశైలం, మాజీ సర్పంచ్ శారద వెంకటయ్య, బాల్ రెడ్డి. సాయిలు. సంపత్ కుమార్. రాములు గౌడ్, రమేష్, నరేందర్ గౌడ్, మల్లేష్, గ్రామ యువకులు వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.



# మానేపల్లిలో ఘనంగా మల్లన్న జాతర ఉత్సవాలు

## జాతర పూజలు చేసిన రాజిరెడ్డి

వెల్దుర్తి ఫిబ్రవరి 19 జనం సాక్షి
వెల్దుర్తి మండలం మానేపల్లి గ్రామంలో మల్లన్న జాతర ఉత్సవాలు గురువారం ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాలకు కాంగ్రెస్ నాయకులు నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ పూజారులు ఆధితులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం రాజిరెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో మాఘమాసం అనంతరం కుల సంఘాల వారు తమ తమ కులదైవాలకు జాతర ఉత్సవాల నిర్వహించడం అనాదిగా వస్తున్న ఆచారమని ఆయన అన్నారు ఇలాంటి ఉత్సవాలు జరుపుకోవడం వల్ల తమ మొక్కుబళ్ళు కోరికలు నెరవేరుతాయి. ఆలయాల్లో దేవి దేవతలను పూజించడం ప్రశాంతతకు దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నరేందర్ రెడ్డి తలారి మల్లేశం అన్వేష శ్రీనివాస్ గౌడ్ యాదవ కులస్తులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యం

## నర్సాపూర్ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి



శివ్వంపేట ఫిబ్రవరి 19 జనంసాక్షి: అభివృద్ధి, సంక్షేమనేది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి స్పష్టం చేశారు. శివ్వంపేట మండలం పిల్లుట్ల గ్రామంలో గొల్ల అంజయ్య, మల్లమ్మ దంపతులు నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లను సర్పంచ్ బుర్ర మురళీగౌడ్‌తో కలిసి గురువారం ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలకు కూడు, గూడు కల్పించాలనే ఉద్దేశ్యంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందన్నారు. పేద ప్రజలకు సన్నబియ్యం ఉచితంగా అందిస్తూ, ఉండడానికి ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తూ, పేదల ముఖాలలో ఆనందాన్ని చూడాలని కాంగ్రెస్ పార్టీ అన్నీ విధాలుగా పేదలకు అండగా నిలుస్తోందని ఆయన అన్నారు. నీడ లేని కుటుంబాలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించిన ఆవుల రాజిరెడ్డికి గొల్ల మల్లమ్మ, అంజయ్య దంపతులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కమల పూల్ సింగ్, గ్రామకమిటీ అధ్యక్షులు రాఘవరెడ్డి, ఉప సర్పంచ్ గొల్ల స్వామి,బొమ్మిరాల శంకర్, పెద్దపులి సతీష్, గొల్ల బిక్షపతి,విద్యాకమిటీ మాజీ చైర్మన్ పిల్లి మధు,గుల్లయ్యగారి రవి, తలారి హనుమంత్, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు

చిన్నశంకరంపేట ఫిబ్రవరి 19(జనం సాక్షి) : చిన్నశంకరంపేట మండలం సూరారం గ్రామంలోని బీఆర్ఎస్ పార్టీ పిఏసిఎస్ మాజీ చైర్మన్ చింతల సత్యనారాయణ ఆధ్వర్యంలో మరో 50 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సమక్షంలో గురువారం ఆయన నివాస గృహంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ చేపడుతున్న అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరామన్నారు. రాబోయే ఎంపీటీసీ జెడ్పీటీసి ఎన్నికల్లో కష్టపడి పనిచేసే కాంగ్రెస్ వారిని గెలిపించుకుంటామని దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రావణ బోయిన మల్లేశం,శంభుని రాజు కుమార్, చాకలి స్వామి, తదితరులు ఉన్నారు.



# డోలారోహణ కార్యక్రమానికి హాజరై చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే

వనపర్తి బ్యూరో ఫిబ్రవరి 19 జనంసాక్షి
వనపర్తి మండలం పెద్దగూడెం గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ పోలికమ్మ, భారతీయల మనవడు నిహాన్ డోలారోహణ కార్యక్రమానికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. పిల్లల జీవితాల్లో కొన్ని ముఖ్యమైన రోజులు ఉంటాయని అలాంటి రోజులను తల్లిదండ్రులు ఈ విధంగా వేడుక చేసుకోవడం ద్వారా అవి భవిష్యత్తులో మధుర జ్ఞాపకాలుగా మిగిలిపోతాయని చిన్నారి నిహాన్ డోలారోహణ కార్యక్రమాన్ని నిర్వహించిన తల్లిదండ్రులు దినేష్, సుమలతలను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మండల మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శారద, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు శేఖర్ రెడ్డి కార్యకర్తలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

ఏళ్ల నాటి సొంతింటి కల నెరవేరింది.

మా కల నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం చేసిన చాపల శ్యామల యాదగిరి,దంపతులకు నూతన వస్త్రాలు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అందించి అభినందించారు. ఎన్నో ఏళ్లుగా సొంత ఇంటి నిర్మాణం కోసం కలలుగన్న మా కుటుంబానికి నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించి మాకు ఓ సొంత గూడును ఏర్పాటు చేసుకునేందుకు 5 లక్షల రూపాయలు మంజూరు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి, వనపర్తి నిరుపేదల ఆశాజ్యోతి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు అంటూ ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. గురువారం వనపర్తి పట్టణం 1వ వార్డు రాయిగడకు చెందిన శ్యామల యాదగిరిలు నిర్మించుకున్న నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, హాజరై దంపతులకు నూతన వస్త్రాలు అందించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా సొంత ఇంటి నిర్మాణం కోసం కలలుగన్నామని అయినా తమ ఆర్థిక స్తోమత సరిగా లేక అద్దె ఇళ్లల్లో ఉంటూ చాలీచాలని జీవనం గడిపామని, ఇక సొంత ఇంటి కల నెరవేరదు అనుకుని నిరాశ చెందిన మాకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించి రూ. 5 లక్షల రూపాయలు అందజేసిందని ఇలాంటి ప్రభుత్వం పదికాలాలపాటు చల్లగా ఉండాలని శ్యామలమ్మ కుటుంబ సభ్యులు వారి మనోభావాలను వ్యక్తం చేశారు. వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, ఎల్లప్పుడు నిరుపేదల గురించి ఆలోచించే వ్యక్తి అని తామెప్పుడు ఫోన్ చేసిన తమ బాధలు వివరించిన క్షణాల్లో స్పందించి పరిష్కరించాడని ఆయన సహకారంతోనే ఇంటి నిర్మాణం వేగవంతంగా పూర్తి చేసుకున్నామని వారు పేర్కొన్నారు.

ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, కౌసర్ బ్రహ్మాచారి, మండల మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, నాయకులు దేవన్న నాయుడు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.





కామ్రేడ్ చుక్క సత్యం కి నివాళులర్పించిన ఎమ్మెల్యే

వనపర్తి పట్టణ ఒకటవ వార్డు కౌన్సిలర్ చుక్క జయశ్రీ రాజుగర్ల మామయ్య కామ్రేడ్ సత్యం ఇటీవల ఆకస్మికంగా మృతి చెందారు. ఈ క్రమంలో గురువారం ఇంటి వద్ద నిర్వహించిన దశదినకర్మ కార్యక్రమానికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి , హాజరై కామ్రేడ్ సత్యం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు చుక్క సత్యం గారి రాజకీయ అంశాలను మననం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్లు, కౌన్సిలర్ బ్రహ్మం చారి, మాజీ మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బి కృష్ణ, వనపర్తి మండల మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


## అనుమానాస్పద స్థితిలో మహిళా మృతి



వెల్దుర్తి ఫిబ్రవరి 19 జనం సాక్షి
వెల్దుర్తి మండలంలోని శేరీల గ్రామంలో ఓ గృహిణి అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన గురువారం జరిగింది. గ్రామానికి చెందిన బండ మంజుల 29 ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకొని మృతి చెందగా పలు అనుమానాలకు దారి తీసింది. గ్రామంలో మంజుల మృతితో అత్తింటివారే వేధించి చంపి ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నారని మృతురాలు పుట్టింటి కుటుంబ సభ్యులు తల్లిదండ్రులు ఆరోపించారు. శరీర గ్రామస్తులు కూడా మంజుల మృతిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ న్యాయం చేయాలని పోలీసులతో వాగ్వాదానికి దిగారు. పరిస్థితులు ఉద్రిక్తతకు దారి తీయడంతో గ్రామంలో తూప్రాన్ సిఐ గంగా కృష్ణ ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. అనంతరం శవ పంచనామా నిర్వహించి శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం తూపన్ ఏరియా ఆసుపత్రికి తరలించారు మృతురాలికి ఒక కుమారుడు కూతురు ఉన్నారు. మంజుల మృతితో గ్రామంలో విషాదం నెలకొన్నది.

## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం

కొత్తపల్లి ఫిబ్రవరి 19 (జనం సాక్షి)
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదోడి సొంతింటి కళ నిజం చేయాలన్న సంకల్పంతో ప్రజా ప్రభుత్వం ప్రతి పేదోడికి సొంత ఇల్లు ఉండాలని రాష్ట్ర ముఖ్యమంత్రీ ప్రతి నియోజకవర్గానికి 3500 ఇళ్ళను మంజూరు చేయడం జరిగింది. అందులో భాగంగానే నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తుల ఇంటి నిర్మాణం పూర్తికావడంతో గురువారం రోజు కొత్తపల్లి మండలంలోని దుప్పటి గట్టు గ్రామనికి చెందిన మోగులంబీ గఫూర్ ల ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశనికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ వెంకటయ్య, కొత్తపల్లి గ్రామ సర్పంచ్ చెన్నయ్య, మన్నపూర్ గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు నరేష్ యాదవ్, ఉప సర్పంచ్ వెంకటయ్య, వార్డు మెంబర్లు, మిగతా కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# సంగారెడ్డి చౌరస్తాలో రోడ్డు విస్తీర్ణ పనులకు నిర్మాణాలు కూల్చివేత






### ప్రభుత్వం ఆదుకోవాలని యజమాన్యులు ఆవేదన వ్యక్తం

సంగారెడ్డి టౌన్ ఫిబ్రవరి 19 జనం సాక్షి
సంగారెడ్డి పట్టణంలోని పోతిరెడ్డిపల్లి చౌరస్తా ఎక్స్ రోడ్ లో 165 రహదారి విస్తీర్ణ కోసం పలు నిర్మాణాలు కూల్చివేత రహదారి నిర్మాణం కోసం మియాపూర్ నుండి సంగారెడ్డి ఎక్స్ రోడ్ వరకు ఆరు లైన్ల రోడ్డు నిర్మాణం అడ్డుగా ఉన్న నిర్మాణాలను గురువారం నిర్మాణాలు తొలగించారు. కూల్చివేతలో ఆస్తిని కోల్పోయిన యజమానులు ప్రభుత్వం ఆదుకొని న్యాయం చేయాలని ఆవేదన వ్యక్తం చేశారు.

# రంజాన్ మాసంలో ముస్లీంలకు ఇబ్బందులు తలెత్తకుండా కృషి చేస్తా







**మున్సిపాలిటీ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్**
**కల్వకుర్తి మున్సిపాలిటీలోని పలు మస్జిద్ ల సందర్శన**

కల్వకుర్తిరూరల్,ఫిబ్రవరి 19,(జనంసాక్షి):-పవిత్ర రంజాన్ ఉపవాస మాసంలో ముస్లీంలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని మస్జిద్ లలో అన్ని రకాల సౌకర్యాలు కల్పించడానికి కృషి చేస్తానని మున్సిపాలిటీ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ పేర్కొన్నారు. కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని అన్ని మస్జిద్ ల కమిటీ సభ్యులతో కలిసి మున్సిపాలిటీ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్,వైస్ చైర్మన్ షానవాజ్ ఖాన్,లతో వివిధ వార్డుల కౌన్సిలర్లు మస్జిద్ లను సందర్శించి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ ఉపవాస మాస నేటి నుంచి ప్రారంభమవుతున్న సందర్భంగా ముస్లీంలకు పూర్తిస్థాయిలో సహకరిస్తానని తెలిపారు. రంజాన్ మాసంలో మస్జిద్ ల వద్ద ఎలాంటి ఇబ్బందులు ఉన్న తన దృష్టికి తేవాలని వెంటనే వాటిని పరిష్కరించడానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్ పర్సన్ వెంట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి,మున్సిపాలిటీ కౌన్సిలర్లు నాజియా మక్బూల్,షేక్ ఏజాస్,మబ్బు రామరాజు,రాజేష్ కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రమాకాంత్ రెడ్డి, సయ్యద్ మసూద్,ముస్లీం మైనార్టీ నాయకులు సాబేర్,విక్కీ, యాహియఖాన్,ముక్తాధర్,అబ్దుల్ ఖాదర్,ముజీబ్,సాలం, అఖిల్,సోహెల్,అబ్బు, యూసుఫ్,తదితరులు ఉన్నారు.

# శ్రీరంగాపూర్ మండలం సమస్యలపై ఎమ్మెల్యే మెగా రెడ్డికి వినతి

## కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు.

శ్రీరంగాపూర్ ఫిబ్రవరి 19 జనం సాక్షి.
శ్రీ రంగాపురం మండల కేంద్రానికి వచ్చినప్పుడు కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీ హరి రాజు మరియు శటమోని రామచందర్ యాదవ్, వీరి ఆధ్వర్యంలో శ్రీరంగాపురం గ్రామాభివృద్ధి కొరకు కోరిన నిధులలో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం రెండు కోట్ల రూపాయలకు ప్రపోజల్స్ ముఖ్య మంత్రికి ఇచ్చారు. తొందరలోనే అనుమతులు తెచ్చి ఇస్తాను పనులు ప్రారంభింద్దురు అని ఈరోజు వనపర్తి లో ఎమ్మెల్యే గారి నివాసంలో వారితో శ్రీ రంగాపురం గ్రామాభివృద్ధి పై పలు సమస్యలపై ఎమ్మెల్యేకు తెలియజేశారు. అందులో సిసి రోడ్లు ,డ్రైనేజీలు, అండర్ డ్రైనేజీ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు చెప్పడం జరిగింది. వైకుంఠ దామం దగ్గర స్మశాన వాటిక కాంపౌండ్ వాల్, గ్రామంలో హైమాస్ లైట్స్ ఈ వారంలోనే ఏర్పాటు చేస్తానని గతంలో శ్రీరంగా పూర్ గ్రామాలలో ఉన్న ఆంధ్ర బ్యాంకు ను పెబ్బేరు మండలానికి తరలించారు,మళ్లీ మన గ్రామానికి యూనియన్ బ్యాంక్ తేవడానికి కన్సల్ట్ మినిస్టర్ తో మాట్లాడి కచ్చితంగా బ్యాంకు ను శ్రీరంగాపూర్ లో ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. శ్రీరంగా పూర్ పట్టణంపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తానని అన్నారు. అందుకు ఎమ్మెల్యే తుడిమేగా రెడ్డికి శ్రీరంగాపూర్ మండలం ప్రజల తరపున ప్రత్యేక మైన ధన్య వాదాలు తెలియజే శారు. కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు, శట మోని రామ చందర్ యాదవ్ ,కుమ్మరి గోవిందు ,విష్ణు ముదిరాజ్, వార్డ్ మెంబర్స్ నవీద్, పి శేఖర్ ,భాస్కర్ బోయ బోకలయ్య, నెంబర్ అంజి ,మహేష్ గౌడ్, బహుజన రమేష్, సమీర్, టైలర్ అంజి, చంద్రశేఖర్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.





## నేడు రొయ్య పిల్లల పంపిణీ

మక్తల్, ఫిబ్రవరి 19 (జనంసాక్షి)
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 100% సబ్సిడీతో రొయ్య పిల్లల పంపిణీ కార్యక్రమం శుక్రవారం మక్తల్ మండలంలోని కర్ని పెద్ద చెరువులో 45000, ఖానాపూర్ పెద్ద చెరువు 26000, రుద్రసముద్రం పెద్ద చెరువులో 55000, మక్తల్ పెద్ద చెరువు 40000 రొయ్య పిల్లల పంపిణీ చేయనున్నట్లు జిల్లా మత్స్యశాఖ అధికారి తెలిపారు. కావున ప్రజా ప్రతినిధులు, మత్స్యకారులందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## పీర్ల చావిడి నిర్మాణానికి భూమిపూజ



పెబ్బేరు ఫిబ్రవరి 19 (జనం సాక్షి) : పెబ్బేరు మున్సిపల్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన అక్కి శ్రీనివాస్ గౌడ్ ప్రజాసేవకు పదును పెట్టారు. గురువారం పెబ్బేరు మున్సిపాలిటీ 12వ వార్డులో ఎస్‌డిఎఫ్ నుంచి మంజూరైన రూ. 7.50 లక్షల వ్యయంతో పీర్ల చావిడి నిర్మాణ పనులను మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ సుమిత్ర, ఎల్లారెడ్డి మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రమోదిని, వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి, కౌన్సిలర్ సౌజన్య దిలీప్ రెడ్డి, కౌన్సిలర్లు శివ సాయి తాటికొండ కృష్ణ కాంగ్రెస్ నాయకులు శివ బషీర్ సాబ్ పాల్గొన్నారు.

## ఘనంగా రామచంద్రాపురం గీతా భూపాల్ కళాశాల 18 వార్షికోత్సవ వేడుకలు



రామచంద్రాపురం, ఫిబ్రవరి 19(జనం సాక్షి)రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని మయూరి నగర్‌లో ఉన్న గీత భూపాల్ రెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 18వ వార్షికోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థుల ప్రతిభాపాటవాలతో కళాశాల ప్రాంగణం సందడిగా మారింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ మాజీ ప్రొటెం చైర్మన్ భూపాల్ రెడ్డి, పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ ఆదర్శ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా భూపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలను ప్రైవేట్ స్థాయిలో అభివృద్ధి చేయడానికి మౌలిక వసతులు, సౌకర్యాలు కల్పించినందుకు సంతోషం వ్యక్తం చేశారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో చదివి రాష్ట్రానికి పేరు తీసుకురావాలని సూచించారు. ప్రీ-ఫైనల్ పరీక్షల్లో టాప్ స్థానాలు సాధించిన విద్యార్థులు, రంగోలి పోటీలు మరియు ఇతర సాంస్కృతిక కార్యక్రమాల్లో విజేతలుగా నిలిచిన వారికి అతిథులు బహుమతులు అందజేశారు. విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వెంకట్ రెడ్డి, భారతి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి, రామచంద్రాపురం మాజీ కార్పొరేటర్ తోంట అంజయ్య యాదవ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కుమార్ గౌడ్, విష్ణు వర్ధన్ రెడ్డి, అప్పల భాస్కర్, ఘౌస్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్‌లను సన్మానించిన రిటైర్డ్ ఉద్యోగుల సంఘం



చేర్యాల (జనంసాక్షి) ఫిబ్రవరి 19 : చేర్యాల పురపాలక సంఘమునకు నూతనంగా ఎన్నికైన ఛైర్‌పర్సన్ ముస్త్యాల అరుణ బాలనర్సయ్య, వైస్ చైర్మన్ మేడిశెట్టి ఉమ శ్రీధర్‌ను గురువారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం చేర్యాల మండల శాఖ ఆధ్వర్యములో పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఛైర్‌పర్సన్ ముస్త్యాల అరుణ బాలనర్సయ్య మాట్లాడుతూ.. పెన్షనర్ల పట్ల తనకు ఎంతో గౌరవభావం ఉంటుందని, పెన్షనర్ల సమస్యలను ప్రభుత్వము దృష్టికి తీసుకొని వెళ్లి వారికి రావలసిన, దక్కల్సిన హక్కుల సాధనకు కృషి చేస్తానని, పెన్షనర్ల సంక్షేమానికి తన సహాయ సహకారములు ఎల్లవేళల అందిస్తానన్నారు. వైస్ చైర్మన్ మాట్లాడుతూ.. పెన్షనర్లకు ఎల్లవేళల అందుబాటులో ఉండి తన వంతు సహాయ సహకారములు అందిస్తానన్నారు. ఈ కార్యక్రమములో మండలశాఖ అధ్యక్షులు కె. రఘుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి బి. నర్సింహులు, అసోసియేట్ అధ్యక్షులు టి. వి. నారాయణ, అత్మిక కార్యదర్శి బి.సుధాకర్,రాష్ట్ర కౌన్సిలర్ కె. వెంకట్రాములు, దూలిమిట్ట మండలశాఖ ప్రధాన కార్యదర్శి డి.లక్ష్మారెడ్డి, రెడ్డి, మండలశాఖ కార్యవర్గం పి.వెంకటాద్రి తోమతి వి.యశోద, ఎ. సుదర్శనం, పి.చంద్రం,జి. చంద్రమౌళి, సీనియర్ పెన్షనర్లు బి.రాజమల్లయ్య, జి. రామదాసు, కె. నారాయణరెడ్డి, బి.సాయిలు, డి.మల్లయ్య, మహదేవులు, ఎ.హరిరాములు, యం. అయిలయ్య, ఎ.కనకయ్య, శ్రీమతి జె. పద్మ, ఎ. సుధాకర్, యం.కుమారస్వామి, జి.బాపు తనితరులు పాల్గొన్నారు.

## కామారం తండాలో మద్య నిషేధం



చిన్నశంకరంపేట ఫిబ్రవరి 19(జనం సాక్షి)
చిన్నశంకరంపేట మండలం కామారం గిరిజన తండాలో గ్రామ సర్పంచ్ హలవత్ మోహన్ నాయక్ గ్రామసభ గురువారం నిర్వహించారు. గ్రామంలో మద్య నిషేధం చేపట్టాలని కోరగా గ్రామ పెద్దలు వార్డు సభ్యులు మద్య నిషేధంపై తీర్మానం చేశారు. ఈనెల 25 నుండి గ్రామంలో బెల్ట్ షాపులు ద్వారా మద్యం అమ్మరాదని, ఒకవేళ ఎవరైనా అమ్మితే రూ. 25 వేల రూపాయలు జరిమానా విధిస్తామని, పట్టించిన వారికి రూ. 5000 రూపాయలు నగదు అందిస్తామని తీర్మానంలో పేర్కొన్నారు. బెల్ట్ షాపుల ద్వారా యువకులు మద్యానికి బానిసై అనారోగ్య పాలవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పాలకవర్గం గ్రామ పెద్దలు ప్రజలు ఉన్నారు.

# రాజాపూర్‌లో స్థలమిస్తారా.. రంగారెడ్డి గూడలో కట్ట మంటారా ?

మండల స్థాయి భవనాలన్నీ ఉండాలనే కోరిక తనకు కూడా ఉందని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాజాపూర్ లో రాళ్లల్లో గుట్టల్లో ఇష్టానుసారంగా ప్లాటింగ్ చేసి ఉన్న స్థలాలన్నింటినీ కబ్జాలు చేసేశారని, రాజాపూర్ లో ఎమ్మార్వో ఆఫీస్ కట్టడానికి స్థలం ఉందని అబద్ధాలు ప్రచారం చేసారని విమర్శించారు. ఎమ్మార్వో, ఎంపీడీఓ కార్యాలయాలు, పోలీస్ స్టేషన్ భవనాలు రాజాపూర్ మండల కేంద్రంలోనే ఉండాలని తాను కూడా కోరుకుంటున్నానని, అయితే ఈ భవనాలను నిర్మించడానికి ఎక్కడా స్థలాలు లేకపోవడంతో తాను ఏమీ చేయలేకపోతున్నానని వాపోయారు. అందుకే తాను ఈ ప్రభుత్వ కార్యాలయాలను నిర్మించడానికి అవసరమైన జాగాలు చూపించడానికి బీఆర్ఎస్ నేతలకు వారం రోజులు గడువు ఇస్తున్నానని చెప్పారు.

ఈ గడువు లోపుగా బీఆర్ఎస్ నేతలు మండల కేంద్రంలో జాగాలు చూపించకపోతే ఇక తాను తప్పనిసరైన పరిస్థితుల్లో ఈ భవనాలను రంగారెడ్డి గూడలో కడతానని హెచ్చరించారు.

రంగారెడ్డి గూడ కూడా రాజాపూర్ మండలానికి చెందిన గ్రామమే అని, ఈ గ్రామంలో ఆలయానికి చెందిన 5 ఎకరాల భూమి ఉందని, ఆ భూమిలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఒకేచోట ఉండేలా ఇంటిగ్రేటెడ్ కార్యాలయ భవనాన్ని నిర్మిస్తానని అనిరుధ్ రెడ్డి స్పష్టం చేసారు. వెయ్యి, రెండు వేల గజాల్లో ఆఫీసులు కట్టినా భవిష్యత్తులో అవి సరిపోని పరిస్థితి ఉంటుందన్ని చెప్పారు. అందుకే భవిష్యత్ అవసరాలకు కూడా సరిపోయేలా కార్యాలయాను నిర్మించడానికి 5 ఎకరాల దేవుని పొలాన్ని కేటాయించడానికి తాను సిద్ధంగా ఉన్నానని తెలిపారు.

బీఆర్ఎస్ నేతల చేతకానితనం వల్లనే పరిస్థితి ఇంత వరకూ వచ్చిందన్నారు. వారం రోజుల క్రితం బీఆర్ఎస్ నేతలు ప్రభుత్వ భవనాల నిర్మాణానికి ఇస్తామన్న 20 గుంటల భూమిని వారం రోజుల లోపుగా రిజిస్ట్రేషన్ చేయించకపోతే తాను ఆ భవనాలను రంగారెడ్డి గూడలోనే కట్టాల్సి వస్తుందని స్పష్టీకరించారు. ఇక నిర్ణయం బీఆర్ఎస్ నాయకులదేనని, వారం రోజుల లోపుగా ఈ విషయంలో వారు స్పష్టతను ఇవ్వాలని అనిరుధ్ రెడ్డి కోరారు. రంగారెడ్డిగూడ మహిళాసమక్య భవన భూమి పూజలో మాజీ సర్పంచ్ శశికళా రెడ్డి, మహిళా సంఘాల మహిళలు పాల్గొనడం జరిగింది.

## ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలి

ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి



వెల్దండ ఫిబ్రవరి 19 (జనంసాక్షి) : ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని వెల్దండ ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులకు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ.. నిదేశించిన మేరకు గ్రామాల్లో ప్రగతి పనులను పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. లబ్ధిదారులు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలో వేగం పెంచి పనులను త్వరితగతిన ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామస్థాయిలో సిబ్బంది లబ్ధిదారులకు, ప్రజలకు అందుబాటులో ఉంటూ జవాబుదారీతనంతో పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఎంపీ ఓ లక్ష్మణ్ రాథోడ్, ఏపీవో ఈశ్వర్ జీ, ఏఈ పల్లవి తదితరులు పాల్గొన్నారు.



# పది తరగతి అంతర్గత మార్కులు నమోదు పరిశీలన

నారాయణపేట ఫిబ్రవరి 19(జనం సాక్షి):
మార్చిలో పదో తరగతి పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో అంతర్గత మార్కుల నమోదు పరిశీలన బృందం జిల్లా కేంద్రంలోని శ్రీ సాయి స్కూల్ విద్యార్థుల అంతర్గత మార్కులను అధికారులు పరిశీలన చేశారు. విద్యార్థుల సామర్థ్యం ఆధారంగా తెలుగు, హిందీ, ఆంగ్లము, గణిత శాస్త్రము , భౌతిక శాస్త్రము, రసాయన శాస్త్రం ,సాంఘిక శాస్త్రము ప్రతి సబ్జెక్టులో 20 మార్కుల నమోదు పరిశీలన చేయ డం జరిగిందని అంతర్గత మార్కుల నమోదు పరిశీలన బృందం భారతి,భాను ప్రకాష్,మోహన్, లక్ష్మణ్ తదితరులు తెలిపారు. ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలలో విద్యార్థుల యొక్క సామ ర్థ్యాలను అంచనా వేసేందు కు క్షేత్రస్థాయి పరిశీలన బృందాలను విద్యాశాఖ ఏర్పాటు చేయడం జరి గిందనీ అన్నారు. ఈ కార్య క్రమంలో శ్రీ సాయి స్కూల్ ప్రిన్సిపాల్ బాలప్ప,అమీనా హెచ్.నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయం చేస్తే భూసారం పెరుగుతుంది




మల్దకల్ ఫిబ్రవరి 19 (జనంసాక్షి)
రైతులు ప్రకృతి వ్యవసాయం చెయ్యడం వలన భూమి యొక్క సారం పెరుగుతుందని,భూమి యొక్క ఆరోగ్యం కాపాడవచ్చని మండలవ్యవసాయ శాఖ అధికారి రాజశేఖర్ అన్నారు. గురువారం మద్దెలబండ పెద్దతండా గ్రామంలో నిర్వహించిన గ్రామ అవగాహన సదస్సులో ఏఓ రాజశేఖర్ పాల్గొని మాట్లాడారు.ఏఓ రాజశేఖర్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం చెయ్యడంతో కలిగే ప్రయోజనాలని, లాభాలను రైతులకి తెలియజేశారు.ప్రకృతి వ్యవసాయ విధానంలో దేశీ పశువులు,ఆవుల ఆధారంగా జీవామృతం,బీజామృతం వంటి పద్ధతులతో రైతులు క్షేత్రస్థాయిలో పంటల సాగు చెయ్యడం ద్వారా క్రిమిసంహారక మందులు,పురుగు మందుల వాడకం తగ్గుతుందన్నారు.అందుబాటులో లభ్యమయ్యే ఆకులు, అలములు,ఆలంవెల్లులి , బెల్లం వంటి తదితర వాటిని నీటిలో మరిగించుకుంటే కాషాయం తయారవుతుందని దీనిని పటాలపై పిచికారి చేసుకుంటే పురుగులని నియంత్రించవచ్చని తెలిపారు. రైతులు ప్రకృతి వ్యవసాయం చెయ్యడం వలన మార్కెట్ లో అధిక ధరలు పలుకుతాయని కావున ప్రకృతి వ్యవసాయం చెయ్యాలని తెలిపారు.ప్రకృతి వ్యవసాయ రైతు కెఆర్ చెరువు గ్రామానికి చెందినగణపతిరెడ్డి తమ యొక్క అనుభవాలను రైతులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి జోహన్న,గ్రామ సర్పంచ్ నార్యనాయక్ రైతులు పాల్గొన్నారు.

# జూపల్లి కృష్ణారావు చిత్రపటానికి పాలాభిషేకం

వాల్మీకి సంఘం మండల అధ్యక్షుడు ఉమేష్ నాయుడు



చిన్నంబావి ఫిబ్రవరి 19 జనం సాక్షి
చిన్నంబావి మండల వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో నేడు రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు చిత్రపటానికి ఘనంగా పాలాభిషేకం చెయ్యడం జరిగింది. వాల్మీకి సంఘం మండల అధ్యక్షుడు ఉమేష్ నాయుడు మాట్లాడుతూ జూపల్లి కృష్ణారావు వాల్మీకిలను సోదరా భావంతో చూస్తూ ఇటీవల కొల్లాపూర్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ తరపున కౌన్సిలర్‌గా పోటీ చేసి ఘన విజయం సాధించిన వాల్మీకి ముద్దు బిడ్డ రెడ్డి సత్యం జ్యోతి కి మున్సిపల్ చైర్మన్ పదవి ఇవ్వడం మా వాల్మీకులను ఉన్నత పదవితో గౌరవించడం శుభ పరిణామమని మంత్రి జూపల్లి కృష్ణారావు కి మరోమారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం వాల్మీకి తాలూకా అధ్యక్షుడు రాజుకుమార్ మాట్లాడుతూ జూపల్లి కృష్ణారావు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని అందుకే ఈ రోజు కొల్లాపూర్ మున్సిపల్ చైర్మన్ పదవి వాల్మీకి బోయ బిడ్డకు రావడం జరిగిందని తెలిపారు. రానున్న రోజుల్లో అత్యధిక సంఖ్యలో వాల్మీకిల ఉన్నత అవకాశాలు కల్పిస్తూ మాజాతి మనుగడకు కృషి చేయాలన్నారు. అంతరం యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గంగారి శ్రీనివాసులు మాట్లాడుతూ బీసీ సామాజిక వర్గంలో రాజకీయంగా గుర్తింపు లేని వాల్మీకి కులాని గుర్తించి కొల్లాపూర్ మునిపల్ ఎన్నికలో విజయం సాధించిన రెడ్డి జ్యోతి సత్యం ను మున్సిపల్ చైర్మన్ పదవి ఇవ్వడం వాల్మీకి బోయలు గర్వించదగ్గ విషయమని బోయలను రాజ్యాధికారం వైపు నడిపిస్తున్న ఏకైక నాయకుడు మంత్రి జూపల్లి కృష్ణారావు అని ఈ సందర్భంగా మంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నంబావి మండల అన్ని గ్రామాల వాల్మీకి సోదరులు పాల్గొన్నారు.

# గృహ ప్రవేశానికి హాజరైన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి





వనపర్తి బ్యూరో ఫిబ్రవరి 19 జనంసాక్షి
వనపర్తి మండలం,చిమనగుంటపల్లి గ్రామానికి చెందిన,బిఆర్ఎస్ పార్టీ నాయకులు గువ్వలి రాజు తమ్ముడు గువ్వల వెంకటీ నూతన గృహ ప్రవేశానికి హాజరైన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.
మాజీ మంత్రి వెంట మండల పార్టీ అధ్యక్షులు కే మాణిక్యం,వనం రాములు, శంకర్ నాయుడు, చిట్యాల రాము, మన్యం, వేణు,వడ్డె రమేష్,మధు, రఘు, ధర్మ శాస్త్రి, మందాపురం రాజు,,గొల్ల భగవంతు,వాకిటి నారాయణ,బాబు,విష్ణు వర్ధన్ గౌడ్, సత్యనారాయణ చారి,ఆటో రాము తదితరులు పాల్గొన్నారు.
మృతదేహానికి నివాళులు అర్పించిన మాజీ మంత్రి
వనపర్తి మండలం,చిమనగుంటపల్లి గ్రామానికి చెందిన, బీఆర్ ఎస్ పార్టీ నాయకులు సతీష్ తండ్రి అర్జునయ్య అనారోగ్యంతో వల్ల, తుది శ్వాస విడిచారు.వారి నివాసానికి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, వెళ్లి భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి మనో ధైర్యాన్ని ఇచ్చారు. మాజీ మంత్రి వెంట మండల పార్టీ అధ్యక్షులు కే మాణిక్యం,వనం రాములు, శంకర్ నాయుడు, చిట్యాల రాము, మన్యం, వేణు,వడ్డె రమేష్,మధు, రఘు, ధర్మ శాస్త్రి,మందాపురం రాజు , గొల్ల భగవంతు, వాకిటి నారాయణ, బాబు, విష్ణు వర్ధన్ గౌడ్, సత్య నారాయణ చారి, ఆటో రాము, తదితరులు పాల్గొన్నారు.



# ఆయిల్‌పామ్ సాగుపై అవగాహన సదస్సు

మల్దకల్ ఫిబ్రవరి 19 (జనంసాక్షి)
మండలం అమరవాయి గ్రామ పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో గురువారం ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. తెలంగాణ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ ఉద్యానవన శాఖ ఆధ్వ ర్యంలో హార్టికల్చర్ ఆఫీసర్ రాజశేఖర్ హాజ రు కాగా,ఈ సదస్సు గ్రామ సర్పంచ్ టి. కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భ ంగా వారు మాట్లాడుతూప్రభుత్వం పూర్తి స్థాయిలో ప్రోత్సాహకాలు అందిస్తున్నందున, రైతులు సంప్రదాయ పంటల నుండి ఆయిల్ పామ్ సాగు వైపు మళ్లాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ ముద్దాదాని మంజునాథ్ యాదవ్ స్థానిక రైతులు పాల్గొన్నారు.

బాలవికాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో

# ఘనంగా అనాధ పిల్లల జన్మదిన వేడుకలు





సిద్దిపేట (నంగునూరు) ఫిబ్రవరి 19 (జనం సాక్షి)
బాలవికాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అనాధ( వికాస) పిల్లల జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.
సిద్దిపేట పట్టణంలోని అరుంధతి కమ్యూనిటీ ఫంక్షన్ హాల్ లో గురువారం బాలవికాస సంస్థ చదివిస్తున్న అనాధ పిల్లల జన్మదిన వేడుకలను , దాతల,మహిళల సమక్షంలో ఘనంగా నిర్వహించారు.పిల్లల బాగోవులను వారి పరిస్థితి చూసి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో బాలవికాస సంస్థ ప్రోగ్రాం కోఆర్డినేటర్ జ్యోతి, అమూల్యా మాట్లాడుతూ బాలవికా సంస్థ వ్యవస్థాపకులారు. బాల తెరిస్సా (బాలక్క) సంస్థను స్థాపించి గత 40 సంవత్సరాల నుంచి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తాఉంది. వాటర్ ప్లాంట్ లో ఏర్పాటు చేయడం, రైతులకు సేంద్రియ వ్యవసాయంపై అవగాహన, హ్యాండ్ బోర్లు, మహిళా అభివృద్ధి పథకంలో మహిళలను చైతన్య పరచడం, ఆదరణ కోల్పోయినటువంటి అనాధ ముసలి వాళ్ళను అక్కున చేర్చుకోవడం, 1800 మంది అనాధ పిల్లలను గత 25 సంవత్సరాల నుంచి అక్కున చేర్చుకొని చదివిపియడం , వితంతువులకు అండగా నిలవడం, ఎన్నో కార్యక్రమాలను దాతల సహకారంతో చేయడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమానికి హాజరైన మహిళలకు నెలసరి సమస్యలు, పలు మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలకు అవగాహన కల్పించడం జరిగింది.దానిలో బాగానే గురువారం రోజు అరుంధతి కమ్యూనిటీ హాల్లో వికాస పిల్లల జన్మదిన వేడుకలను దాతల సహకారంతో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న దాతలు చల్లారం రాజశేఖర్ రెడ్డి, జాగృతి పట్టణ సెక్రెటరీ గిరి, బిఆర్ఎస్ నాయకులు జువ్వన్న ప్రసాద్ , బాలమణి , లతా, రమ్య పలువురు దాతలు చలించిపోయి పిల్లలకు మా వంతుగా సహకారం అందిస్తామని విరాళం అందించారు. ఈ కార్యక్రమం లో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని పిల్లలకు రకరకాల వంటకాలు చేసుకొని వచ్చి వారికి తినిపిస్తూ ఎంతో అనుభూతి కిలోనై, అమ్మ ప్రేమను పిల్లలకు పంచడం జరిగింది. ఈ కార్యక్రమానికి వచ్చినటువంటి మహిళలందరూ కన్నీటి పర్యంతమై పిల్లలు అండగా ఉంటామని ప్రతి సంవత్సరం కూడా తమవంతుగా సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. బాలవికాస మహిళా కోఆర్డినేటర్ అన్న మేరీ,సుజాత ,లక్ష్మి, జ్యోతి, సరిత ,మహిళా సంఘాలు మహిళలు, దాతలు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# యువతకు స్ఫూర్తి ఛత్రపతి శివాజీ మహారాజ్





ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి


జడ్చర్ల, ఫిబ్రవరి 19 (జనంసాక్షి): యువతకు స్ఫూర్తి ఛత్రపతి శివాజీ మహారాజ్ అని ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని పాత బజార్ లో ఛత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతి వేడుకలు వైభవంగా నిర్వహించారు. జయంతి ఉత్సవానికి జనంపల్లి అనిరుధ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శివాజీ మహారాజ్ విగ్రహానికి పూల మాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జై శివాజీ నినాదాలతో ఆ ప్రాంతమంతా మారుమోగింది. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం అనేది మహాదానమని, ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడానికి ప్రతి యువకుడు సామాజిక బాధ్యతగా ముందుకు వచ్చి రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. సమాజ సేవలో భాగంగా ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని అన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, శివాజీ ఉత్సవ కమిటీ సభ్యులు, యువత, ప్రజలు పాల్గొన్నారు.

**కృష్ణ మండలంలో**



కృష్ణ, ఫిబ్రవరి 19 (జనం సాక్షి): హిందూ సామ్రాట్ ఛత్రపతి శివాజీ అని నిర్వాహకులు పేర్కొన్నారు. కృష్ణ మండలం గుడేబల్లూర్ గ్రామంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా గురువారం యూత్ ఆధ్వర్యంలో శివాజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివాజీ మహా రాజు చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు.

**పెంటవెల్లి మండలంలో..** గోపులాపురం గ్రామంలో ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా విగ్రహ ఆవిష్కరణ గ్రామ యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





**పెంట్లవెల్లి మండలం** ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఇందులో గ్రామ యువకులు పాల్గొన్నారు.

### ఛత్రపతి శివాజీ మహారాజ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్దాం - బిఎస్పీ



నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 19 (జనంసాక్షి)
నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోనీ బాబు జగ్జీవన్ రామ్ భవన్ బిఎస్పీ ఆధ్వర్యంలో బహుజన చక్రవర్తి, గొప్ప పోరాట యోధుడు, మహనీయులు ఛత్రపతి శివాజీ మహారాజ్ 373వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ జోనల్ ఇంచార్జు మిద్దె శివ ప్రసాద్, పృథ్వీరాజ్, జిల్లా ఇంచార్జ్ కళ్యాణ్‌లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి దాస్, కొల్లాపూర్ అసెంబ్లీ ఇంచార్జ్ మునిస్వామి, అసెంబ్లీల అధ్యక్షులు మదువు నాగేష్, బొల్లి కురుమయ్య, మహేష్, వార్డ్ మెంబర్స్ శివ, భాస్కర్, నాయకులు రాంచందర్, అంజి, పారిజాత, రామకృష్ణ, మధు, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

### హిందూ స్వరాజ్య స్థాపకుడు ఛత్రపతి శివాజీ - బిఆర్ఎస్ నాయకులు గోనెల అంజి



జడ్చర్ల, ఫిబ్రవరి 19 (జనంసాక్షి): భారతీయ పౌరుషానికి, ఆత్మ గౌరవానికి నిలువుటద్దం ఛత్రపతి శివాజీ మహారాజ్ అని, ఆయన స్థాపించిన హిందూ స్వరాజ్యం నేటికీ మనందరికీ ఆదర్శమని బిఆర్ఎస్ నాయకులు గోనెల అంజి అన్నారు. గురువారం కావేరమ్మపేట బొడ్రాయి చౌరస్తాలో శివాజీ 396వ జయంతిని పురస్కరించుకొని గోనెల అంజి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు హాజరై శివాజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ బుక్క మహేష్, పాలది రామ్మోహన్, బుక్క లక్ష్మయ్య, పిట్టల నరేష్, చంటి, శ్రీకాంత్, శివ కుమార్, నాగరాజు, కుమార్, యాదయ్య, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

### నవతరానికి ఒక స్ఫూర్తి ఛత్రపతి శివాజీ మహారాజ్ - ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సంగన మోని బంగారు బాబు



నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 19 (జనంసాక్షి): అఖిల భారత విద్యార్థి పరిషత్ నాగర్ కర్నూల్ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ సైన్స్ కళాశాలలో ఛత్రపతి శివాజీ 396వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ మదన్మోహన్ హాజరయ్యా అనంతరం ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సంగన మోని బంగారు బాబు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి ప్రసాద్ కుమార్, నగర సంయుక్త కార్యదర్శి శివ, మల్లేష్ యాదవ్, శివ, రమేష్, జీవన్, భరత్, దేవిక, కీర్తన ఏబీవీపీ నాయకులు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### పట్టణంలో ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు



సదాశివపేట ఫిబ్రవరి 19(జనం సాక్షి)
సదాశివపేట పట్టణంలోని ఛత్రపతి శివాజీ చౌక్ వద్ద ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

### హిందువులని జాగృతం చేస్తున్న శివాజీ సేన



నారాయణపేట పిబ్రవరి 19(జనం సాక్షి)
హిందువులని జాగృతం చేస్తున్నామని శివాజీ సేన గ్రామ అధ్యక్షులు ఆలుగడ్డ రవి అన్నారు. నారాయణపేట మండల పరిధిలోని జాజాపూర్ గ్రామంలో శివాజీ సేన ఆధ్వర్యంలో గ్రామ పురవీధుల గుండా పెద్ద ఎత్తున భజన సంకీర్తనలతో మేళ తాళాలతో యువకుల నృత్యాలతో ర్యాలీలో యువకులు జై శివాజీ జై జై శివాజీ ఛత్రపతి మారాజుకీ జై అంటూ పెద్దఎత్తున నినాదాలు చేస్తూ ర్యాలీని నిర్వహించారు. గ్రామ అధ్యక్షులు ఆలుగడ్డ రవి మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ చేసిన సాహసాల గురించి గ్రామస్తులకు వివరించారు. కార్యక్రమంలో విహెచ్పి నాయకులు నీలి సురేష్ గ్రామ ఉపసర్పంచ్ కుమ్మరి లక్ష్మణ్ వార్డు సభ్యులు రవికుమార్ వివిధ పార్టీల సీనియర్ నాయకులు కోట్ల రవీందర్ రెడ్డి డాక్టర్ మధుసూదన్ రెడ్డి కోట్ల మధుసూదన్ రెడ్డి అరిగే అనిల్ నాతోపాటు శివాజీ సేన కార్యవర్గ సభ్యులు ఎం ఆనంద్ కుమ్మరి వెంకటేష్ చంద్ర మోహన్ సిరిగిరి శ్రీధర్ అనిల్ కుమార్ మొచ్చ పవన్ కోళ్ళ విజయ్ కుమార్ కన్నయ్య రాకేష్ నవీన్ కుమార్ గౌడ్ యువకులు మహిళలు పాల్గొన్నారు.

### జెడ్పిహెచ్ఎస్‌లో ఛత్రపతి శివాజీ వేడుకలు

మధ్యాహ్నం పాఠశాలలో శివాజీ సేన ఆధ్వర్యంలో జయంతి వేడుకలు గ్రామ శివాజీ సేన అధ్యక్షులు ఆలుగడ్డ రవి ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం విద్యార్థులు ఛత్రపతి శివాజీకి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూజలు చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



### ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతి

మక్తల్, ఫిబ్రవరి 19 (జనంసాక్షి)
డా.బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మక్తల్ నియోజకవర్గ కేంద్రంలోని ఛత్రపతి శివాజీ మహారాజ్ 369వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం నాయకులు శివాజీ మహారాజ్ సేవలను కొనియాడారు. అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పృథ్వీరాజ్,మాజీ అధ్యక్షులు పోలప్ప,కాంగ్రెస్ నాయకులు నీలప్ప,పార్ల నర్సింలు, పుడమి ఫౌండేషన్ చైర్మన్ వెంకటపతి, అంబేద్కర్ యువజన సంఘం సహాయ కార్యదర్శి రవి కుమార్,కోశాధికారి త్రిమూర్తి, కార్యవర్గ సభ్యులు అంజయ్య, శ్రీనివాస్,సభ్యులు తల్వార్ నరేష్,జగదీష్,రమేష్,గురునాథ్, వెంకటప్ప, నాయకులు చరణ్,ఉదయ్,శివ,అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

### గద్వాల జిల్లా పరిరక్షణ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

గద్వాల టౌన్ ఫిబ్రవరి 19 జనంసాక్షి
గద్వాల పట్టణంలోని రెండవ వార్డ్ బసవన్న చౌరస్తాలో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గద్వాల జిల్లా పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పరిచారు. ముఖ్యఅతిథిగా మాజీ మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్,అతికూరు రెహమాన్ పాల్గొన్నారు. గద్వాల జిల్లా పరిరక్షణ సమితి అధ్యక్షులు బైరెడ్డి మధుసూదన్ రెడ్డి,పల్లె రాజు మాట్లాడుతూ స్వరాజ్య స్థాపకుడు, దేశ గౌరవం,ధర్మ పరిరక్షణ, ప్రజల స్వాభిమానం కోసం ఆయన సంకల్ప బలం నేటికీ మనకు మార్గదర్శకం ధైర్యసాహసాల ప్రతీక ప్రజా పరిపాలనకు ఆదర్శమైన మహనేత శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ అని తెలిపారు. అనంతరం రక్తదానం చేసిన వారికి ప్రశంసా పత్రాలు అందించి అభినందించారు. గద్వాల జిల్లా పరిరక్షణ సమితి మండల అధ్యక్షులు షరీఫ్,రామకృష్ణ ,7వ వార్డు కౌన్సిలర్ టిఎన్ఆర్ జగదీష్,2వ వార్డ్ ఇంచార్జ్ దివ్య రంజిత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.







# ఘనంగా శివాజీ జయంతి ఉత్సవాలు



వెల్దుర్తి ఫిబ్రవరి 19 జనం సాక్షి

వెల్దుర్తి మాసాయిపేట మండలాలలో చత్రపతి శివాజీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు వెల్దుర్తి గ్రామపంచాయతీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ తెలంగాణ ఉద్యోగుల శాఖ ప్రముఖ రొయ్యల ప్రసాద్ సర్పంచ్ ఆదర్శ్ ఉపసర్పంచ్ శ్రవణు లు పాల్గొని శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి ఉత్సవాలు నిర్వహించారు కొప్పులపల్లి లో జరిగిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శోభ నర్సింహారెడ్డి ఆర్ఎస్ఎస్ సభ్యులు పోచయ్య గ్రామస్తులు పాల్గొని శివాజీ జయంతిని నిర్వహించారు అనంతరం రొయ్యల ప్రసాద్ మాట్లాడుతూ హిందూ సామ్రాజ్య స్థాపన కోసం చత్రపతి శివాజీ మహారాజ్ చేసిన పోరాటాలను గుర్తు చేశారు దేశం కోసం ధర్మం కోసం శివాజీ తన తల్లికిచ్చిన మాటను నిలుపుకునేందుకు హిందూ వ్యతిరేక పై దండయాత్ర చేశారని ఆయన అన్నారు శివాజీ స్ఫూర్తితో ఈ తరం యువకులు హిందూయిజాన్ని కాపాడాలని ఆయన అనుసరించిన పరిపాలన విధానాలను కొనసాగించాలని ఆయన యువకులకు సూచించారు

**శివ్వంపేటలో ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి**



వేడుకలు శివ్వంపేట ఫిబ్రవరి 18 జనంసాక్షి: మండల కేంద్రమైన శివ్వంపేటలో శివాజీ సేన, యూత్ కొడకంచి శివాగౌడ్ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఛత్రపతి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. పోతులబోగూడ గ్రామంలో ఛత్రపతి శివాజీ విగ్రహా ఏర్పాటుకు మాజీ పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి గ్రామ సర్పంచ్ కొల్చేల్మె పుష్పనర్సిములు, ఉపసర్పంచ్ చాపల బిక్షపతితో కలిసి శంకుస్థాపన చేశారు. మండల పరిధిలో ని చండి లో ఛత్రపతి శివాజీ విగ్రహానికి మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ తో కలిసి చండి సర్పంచ్ ప్రవీణ్ గౌడ్ ఘన నివాళ్లు అర్పించారు. మండల వ్యాప్తంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకల్లో నాయకులు, యూత్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

శివాజీ మహారాజ్ 396 వ జయంతి
పాల్గొన్న బిజెపి నాయకులు

సంగారెడ్డి టౌన్ ఫిబ్రవరి 19 (జనం సాక్షి)

ఛత్రపతి శివాజి మహారాజ్ 396 వ జయంతి కార్యక్రమం పురస్కరించుకొని సంగారెడ్డి బై పాస్ రోడ్డు 12వార్డ్ లో గురువారం ఛత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూల మాల వేసి శివాజీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి కాంటెస్ట్ కాండేట్ సాహితీ రాము మాట్లాడారు.





**ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు**

హత్నూర, ఫిబ్రవరి 19 (జనం సాక్షి)

మరాఠా సామ్రాజ్య స్థాపకుడు ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను హత్నూర మండలం వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. కాసాల,మాధుర,హత్నూర తదితర గ్రామాల్లో శివాజీ చిత్ర పటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. గ్రామాల్లోని ప్రధాన వీధుల గుండా పలు నినాదాలు చేస్తూ బైక్ ర్యాలీ నిర్వహించారు. దౌల్తాబాద్ కు చెందిన శివాజీ జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో రామాలయం నుండి దేవులపల్లి గ్రామంలోని శివాజీ విగ్రహం వరకు బైక్ ర్యాలీ చేపట్టారు. సర్పంచులు బేగరి మల్లేశం, వావిలాల సంగీత,బిజెపి రాష్ట్ర నాయకులు రఘువీరా రెడ్డి,జిల్లా నాయకులు బిట్ల మహేష్,పంచాయతీ వార్డు సభ్యులు శేఖర్,శ్రావణ్,శ్రీనివాస్,అజయ్, సాయి, కిషోర్,అరుణ్ గౌడ్,కృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**సింగారంలో శివాజీ మహరాజ్ జయంతి వేడుకలు**



నారాయణపేట పిబ్రవరి19 (జనం సాక్షి): హిందూ సామ్రాజ్య పరిరక్షకుడు, హిందూ హృదయ సమ్రాట్, భరతమాత వీరపుత్రుడు శ్రీ ఛత్రపతి శివాజీ మహరాజ్ జయంతి వేడుకలను నారాయణపేట మండ లం, సింగారం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ఈశ్వర్ మందిర్ వద్ద ఛత్రపతి శివాజీ చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించి, సనాతన ధర్మ రక్షణ కోసం చేసిన పోరాట సేవలను కొనియాడి, భవానీమాత వీర భక్తుడైన మహానీయునికి నివాళులర్పించారు. అనంతరం గ్రామంలో శివాజీ విగ్రహా ఏర్పాటుపై సుదీర్ఘ చర్చలు జరిపారు.

**కోట్లాది యువభారతీయులకు స్ఫూర్తి శివాజీ మహారాజ్**
**– పలుస శంకర్ గౌడ్ జిల్లా అధ్యక్షులు సాహితీ కళా వేదిక వనపర్తి జిల్లా**



శ్రీరంగాపూర్ ఫిబ్రవరి 19 జనం సాక్షి

శ్రీరంగాపూర్ మండల కేంద్రం, కంభాలపూర్ వెంకటాపూర్ గ్రామాలలో కోదండ రామస్వామి యూత్ ఆధ్వర్యంలో బ్లడ్ డొనేషన్ కార్యక్రమం నిర్వహించారు. వివిధ గ్రామాలలో శివాజీ మహరాజ్ జన్మదిన వేడుకలో సాహితీ కళా వేదిక వనపర్తి జిల్లా అధ్యక్షులు పలుస శంకర్ గౌడ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ ఉపసర్పంచ్ కళ్యాణికారి ఖాజా, బీఆర్ఎస్ నాయకులు పిఎసిఎస్ ప్రెసిడెంట్ జగన్నాథం నాయుడు, సుదర్శన్‌రెడ్డి, కవి జనజ్వాల గంధం నాగరాజు, రిటైర్డ్ హెచ్ఎం భాలస్వామి, శ్రీరంగాపూర్ కంబాలాపూర్ వెంకటాపూర్,యువకులు తదితరులు పాల్గొన్నారు.

**ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి ఉత్సవాలు**

రేవల్లి, ఫిబ్రవరి 19 (జనంసాక్షి)

ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా రేవల్లి మండలంలోని పలు గ్రామాలలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాలు నిర్వహించారు. రేవల్లి



మండలంలోని తల్పునూర్ గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నుండి వీర శివాజీ యూత్ ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రధాన రహదారుల గుండా ర్యాలీ నిర్వహించారు.

**ఛత్రపతి శివాజీ మహారాజ్ ఆశయ సాధనే అసలైన నివాళి మాజీ మంత్రి సి. లక్ష్మారెడ్డి**





జడ్చర్ల, ఫిబ్రవరి 19 (జనంసాక్షి): మహానీయుల జయంతి ఉత్సవాలు కేవలం విగ్రహాలకు పూలమాలలు వేయడానికే పరిమితం కాకుండా, వారు చూపిన బాటలో నడుస్తూ సేవా గుణాన్ని చాటుకోవడమే వారికి మనం ఇచ్చే నిజమైన గౌరవమని మాజీ మంత్రి డాక్టర్ సి. లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. జడ్చర్ల పట్టణంలోని వీరశివాజీ నగర్‌లో నిర్వహించిన ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు,

**బీజేపీ ఘనంగా చత్రపతి శివాజీ జయంతి**



వనపర్తి బ్యూరో ఫిబ్రవరి 19 జనంసాక్షి

బిజెపి వనపర్తి జిల్లా పార్టీ కార్యాలయంలో హిందూ హృదయ సామ్రాట్ చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథి హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ మాట్లాడారు. బిజెపి జిల్లా అధ్యక్షులు డి నారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శులు పెద్దిరాజు ,శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి బండారు కుమారస్వామి, ఉపాధ్యక్షులు రాఘవేందర్ గౌడ్ జిల్లా అధికార ప్రతినిధి కంచ ఆంజనేయులు,. కౌన్సిలర్లు డి నిర్మల నారాయణ, ఎం విజయ సాగర్ యువ మోర్చా రాష్ట్ర నాయకులు కదిరే మధు, జిల్లా కార్యాలయ కార్యదర్శి కుమార్, కంటెస్టెడ్ కౌన్సిలర్ దాసరాజు, ప్రవీణ్ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు గంధం ప్రవీణ్ ,పెబ్బేరు పట్టణ అధ్యక్షులు క్రాంతి నాయుడు, జిల్లా కౌన్సిల్ సభ్యుడు రంగస్వామి గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు ధారపోగు సుబ్రహ్మణ్యం,పట్టణ ప్రధాన కార్యదర్శి అరవింద్, నవీన్ చారి మండల రాఘవేంద్ర చాణిక్య రమేష్ పాల్గొన్నారు.

**శివాజీ స్ఫూర్తితో యువకులు నడవాలి**

చిన్నశంకరంపేట: ఫిబ్రవరి 19(జనం సాక్షి )

చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా మండలంలోని చందంపేటలో గురువారం హనుమాన్ సేవాసమితి



ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. హనుమాన్ సేవ సమితి అధ్యక్షుడు పెంటస్వామి సర్పంచ్ నాయిని ప్రవీణ్ కుమార్ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నర్సింలు పంచాయతీ కార్యదర్శి పద్మ, జిల్లా పరిషత్ శ్రీనివాస్, ప్రభు, శివప్రసాద్, వార్డు సభ్యులు లావణ్య గౌతమి,రామకృష్ణ నర్సింలు, శ్రీనివాస్, నరేష్,బాలరాజు గౌడ్, భరత్,రాజు, నవీన్ గౌడ్, యూత్ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

**కొల్చారంలో ఘనంగా శివాజీ జయంతి వేడుకలు**



మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 19( జనం సాక్షి):

మెదక్ జిల్లాలోని కొల్చారం మండల వ్యాప్తంగా శివాజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన కొల్చారంలో యువజన సంఘాలు... గ్రామ పెద్దల ఆధ్వర్యంలో శివాజీ విగ్రహ ఏర్పాటుకు స్థానిక బొడ్రాయి వద్ద భూమి పూజ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ దేవన్న గారి శేఖర్, మాజీ సర్పంచ్ కరెంటు రాజా గౌడ్ మాట్లాడారు. పైతర, అప్పాజీపల్లి గ్రామంలో చత్రపతి శివాజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చత్రపతి శివాజీ విగ్రహానికి కొల్చారం మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు, పైతర సర్పంచి యాబన్నగారి రవితేజ రెడ్డి, సర్పంచ్ నాయిని వెంకట్ గౌడ్ (గజిని) ఆధ్వర్యంలో ఈ వేడుకలను నిర్వహించారు. సర్పంచ్ నాయిని వెంకట్ గౌడ్ (గజిని) మాట్లాడారు. ఉపసర్పంచ్ చలం నర్సింలు, వార్డ్ మెంబెర్స్ సదాల నర్సింలు, రామాంజం, వీరేశం, కన్నీబోయిన శరత్, యూవజన నాయకులు చింతల సురేందర్ తిమ్మక్కపల్లి సుధాకర్, కదూరి కుమార్, అతినారం ప్రభాకర్, తిమ్మక్కపల్లి దుర్గాప్రసాద్, చింతల నాగరాజు, కొరంపల్లి సాయికుమార్, జోగురాజశేఖర్ కన్నీబోయిన అశోక్, పితిరి రవి, ఛత్రపతి శివాజీ సంగసభ్యులు పాల్గొన్నారు.

**శివాజీ స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలి.**

రేగోడ్, ఫిబ్రవరి19(జనంసాక్షి):

చత్రపతి శివాజీ మహరాజు స్ఫూర్తిని ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలని ప్యారారం యువకులు పేర్కొన్నారు. మండల పరిధిలోని ప్యారారం గ్రామంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా శివాజీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం యువకులు, గ్రామస్తులతో కలిసి గ్రామంలోని పురవీధుల గుండా బైక్ ర్యాలీ నిర్వహించారు. సంతోష్, నర్సింగ్ రావు,శివకుమార్, సంగారెడ్డి,కిష్టారెడ్డి,రఘునాథ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## వెంకట్రామమ్మ,వెంకటేశ్వర రెడ్డి ట్రస్టు వారిచే విద్యార్థులకుప్రతిభా పురస్కారాలు



మల్దకల్ ఫిబ్రవరి 19 (జనంసాక్షి)మండల పరిధిలోని అమరవాయిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను అందజేశారు.అనునిత్యం పాఠశాల అభివృద్ధికై పరితపిస్తూ,విద్యార్థుల ఉన్నత విద్యకు ఆర్థిక సహాయాన్ని అందజేస్తూ, పాఠశాలకు మౌలిక సదుపాయాలను కల్పిస్తూ, చదువులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను అందిస్తున్నటువంటి వెంకట్రామమ్మ ,శ్రీ వెంకటేశ్వర రెడ్డి ట్రస్టు నిర్వాహకులు సాగర్ రెడ్డి,మురళీధర్ రెడ్డి పాఠశాల మౌలిక సదుపాయాల కొరకు అమరవాయి ఉన్నత పాఠశాలలో ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు ప్రతి తరగతిలో 2025 వార్షిక పరీక్షల్లో ప్రథమ,ద్వితీయ స్థానం సాధించినటువంటి బాలికలు బాలురకు ప్రతిభా పురస్కారాలను అందజేశారు. పాఠశాలలో పదవ తరగతిలో ప్రథమ,ద్వితీయ స్థానం సాధించిన విద్యార్థులు రవి,అభిషేక్, ఉరుకుందమ్మ , పావనిలకు కూడా ప్రతిభా పురస్కారాలను అందజేశారు. మండలంలో ప్రథమ స్థానం,ద్వితీయ స్థానం సాధించిన మద్దెలబండ ఉన్నత పాఠశాల విద్యార్థిని అఖిలకు,ద్వితీయ స్థానం సాధించిన ఎల్కూరు పాఠశాల,బిజ్వారం పాఠశాలల విద్యార్థులు సాయి కిరణ్ రెడ్డి,శివ,సానియా బేగంలకు నగదు పురస్కారాలను అందజేశారు. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు విజయ భాస్కర్,నాగేశ్వర్ రెడ్డి,ఉపాధ్యాయ బృందము విష్ణు,అక్షిత్యుదు,సుమలత, అనిత,ధనుంజయ,ఋషి రాజు,రవి, సరిత,ఆనంద్, అరుణరాణి,ఈరన్న విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నిర్లక్ష్యం వహిస్తున్న ఉపాధ్యాయులను వెంటనే సస్పెండ్ చేయాలి

**- బిజెపి మిడ్జిల్ మండల శాఖ : ఎబివిపి డిమాండ్**



మిడ్జిల్. ఫిబ్రవరి 19 (జనం సాక్షి)
మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ఇటీవలే జరిగిన సంఘటనపై ఇజుూ ప్రవీణ్ కుమార్ పర్యవేక్షణలో భాగంగా భారతీయ జనతా పార్టీ మిడ్జిల్ శాఖ ఎబివిపి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. గత 3 సంIIరాలలో 550 మంది ఉన్న విద్యార్థుల సంఖ్య రానురాను తగ్గుత న్నది. విద్యార్థుల శాతం కూడా తగ్గుతు వస్తుంది. దీనికి కారకులు సమయపాలన పాటించకుండా కాలాయాపన చేస్తున్న ఉపాధ్యాయులే బాధ్యులు అని. బిజెపి మండల శాఖ నాయకులు ఆరోపించారు. పేద, మధ్య తరగతి కుటుంబాలే ప్రభుత్వ పాఠశాలశ్రీ పై విశ్వాసంతో విద్యనభ్యసించడానికి తమ పిల్లలను పంపిస్తుంటే, విద్యాబుద్ధులు నెర్పించే ఉపాధ్యాయులు సమయపాలన పాటించకుండా, రాజకీయ ప్రలోభాలకు లోబడి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పనితీరును మార్చుకోకపోతే విద్యారుల బంగారు భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతోందనీ నాయకులు అన్నారు. కావున ప్రభుత్వ పాఠశాల యందు మంచి నాణ్యతతో కూడిన విద్యను అందించే ఉపాధ్యాయులను నియమించాలని, ఉపాధ్యాయులు, కాలయాపన చేస్తూ. విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తున్నారని అలాంటి ఉపాధ్యాయులను వెంటనే సస్పెండ్ చేయాలని కోరారు. ఉపాధ్యాయుల నిర్లక్ష్యంతో విద్యార్థుల జీవితాలు నలిగిపోకుండా, భవిష్యత్తులో పాఠశాలను ఆదర్శవంతమైన పాఠశాలగా పేరు గావించాలంటే, విద్యార్థుల భవిష్యత్తు కొరకు దోహదపడే ఉపాధ్యాయులను నియమించాలని, నిర్లక్షం వహిస్తున్న ఉపాధ్యాయులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పల్లె తిరుపతి, మండల అధ్యక్షులు నరేష్ నాయక్, ఏబీవీపీ నాయకులు శేఖర్,భారత్ గౌడ్,జూ. శేఖర్, అజయ్,సందీప్,రమేష్ నాయక్ పాల్గొన్నారు.

## శ్రీరంగాపూర్ పాఠశాలలను తనిఖీ చేసిన జిల్లా విద్యాశాఖ బృందం



శ్రీరంగాపూర్ ఫిబ్రవరి 19 జనం సాక్షి.
జిల్లా విద్యాశాఖ తనిఖీ బృందం పీఎం శ్రీ శ్రీరంగాపూర్ పాఠశాలను, బీసీ శ్రీరంగాపూర్ పాఠశాలను సందర్శించి పూర్తి స్థాయిలో తనిఖీ చేశారు. ఉదయం ప్రార్థనా సమయానికే పాఠశాలకు చేరుకున్న తనిఖీ బృందం ప్రార్థనలో పాఠశాల విద్యార్థుల భాగస్వామ్యాన్ని పరిశీలించారు.
తరగతుల వారీగా ప్రారంభ పరీక్ష మొదలుకొని నిర్మాణాత్మక మూల్యాంకనం-3 వరకు అన్ని పరీక్షల ప్రశ్నాపత్రాలు , మార్కులు, సీసీఈ రిజిస్టర్లు మరియు ఆన్లైన్ లో నమోదు చేసిన మార్కులను, ప్రశ్నాపత్రాల్లో ఉన్న మార్కులను సరిపోల్చి చేశారు. ప్రతి తరగతిని సందర్శించి పాఠ్య పుస్తకాలు, వర్క్ బుక్కులు మరియు నోటు పుస్తకాలను చెక్ చేశారు. తరగతి వారీగా, విషయాల వారీగా విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. పాఠశాలలో ఉన్న కిచెన్ గార్డెన్, ప్రీ ప్రైమరీ ఔట్ డోర్ సామాగ్రి, బోధనోపకరణాల పరికరాలు, గ్రంథాలయ పుస్తకాలు , మరుగుదొడ్లను పరిశీలించారు. ఇద్దరు ఉపాధ్యాయుల ఆదర్శ బోధనను పరిశీలించి నమోదు చేసుకున్నారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.
పాఠశాల అభివృద్ధికి నిర్మాణాత్మక సూచనలు: పాఠశాలకు సంబంధించి అన్ని అంశాలను క్షుణ్ణంగా తనిఖీ చేసిన బృందం ఓవరాల్ గా పాఠశాల నిర్వహణ, విద్యార్థుల సామర్థ్యాలు బాగున్నాయని, చదువులో వెనుక బడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. రిజిస్టర్లు, రికార్డులను ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలని సూచించారు. తనిఖీ బృందం నోడల్ అధికారిణి ప్రేమలత, సభ్యులు జితేందర్, నరేందర్ రెడ్డి, గన్నర్లు, ప్రధానోపాధ్యాయులు మోహన్ రాజు, ఉపాధ్యాయులు వసంతపురం రాజు, దామోదర్ బాబు, బీసీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, ఉర్దూ మీడియం ప్రధానోపాధ్యాయురాలు తస్లీం బేగం, ప్రీ ప్రైమరీ సిబ్బంది పాల్గొన్నారు.

## కరెంటు కట్ జియో సిగ్నల్ ఫట్



వెల్దండ ఫిబ్రవరి 19 (జనంసాక్షి) :
వెల్దండ మండల పరిధిలోని బొల్లంపల్లి గ్రామ పంచాయతీలో గల జియో నెట్వర్క్ టవర్ కరెంట్ కట్ అవ్వడంతో నెట్వర్క్ సిగ్నల్ పట్టుమని ఆగిపోతుందని, కరెంటు ఉన్న సమయంలో కూడా సరిపడా సిగ్నల్స్ రావడం లేదని గ్రామస్తులు జియో కస్టమర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో దాదాపు 90 శాతం జియో సిమ్ మొబైల్ వినియోగదారులు ఉన్నారని, యూరియా బుకింగ్ యాప్, పోస్ట్ ఆఫీస్‌లో పెన్షన్ దారులకు పెన్షన్ ఇవ్వడానికి తంబు సిస్టం, ఇతర సర్వీసులు పనిచేయడానికి జియో సేవలను వినియోగిస్తున్నామని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా ప్రభుత్వ స్కూల్లో ఉపాధ్యాయులు ఫేస్ క్యాప్చర్, మరియు అంగన్వాడి ప్రీ ప్రైమరీ స్కూల్లో అంగన్వాడీ టీచర్స్ విద్యార్థుల అటెండెన్స్, సెంటర్ ఓపెనింగ్, ఫుడ్ వివరాలు ఇలాంటి సమాచారం స్మార్ట్ ఫోన్ ద్వారానే ఎంటర్ చేయవలసి ఉంటుంది .కాబట్టి ఇప్పటికైనా సంబంధిత జియో టవర్ అధికారులు స్పందించి నూతన జనరేటర్ ను ఏర్పాటు చేసి కరెంటు లేని సమయంలో కూడా.. జియో సిగ్నల్ అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## తాగునీటి సమస్య తీర్చడానికి మోటార్లను బాగు చేసిన ఖాజీపూర్ గ్రామ సర్పంచ్



మద్దూరు ఫిబ్రవరి 19 (జనం సాక్షి)
మద్దూర్ మండలంలోని ఖాజీపూర్ గ్రామంలో నెలకొన్న త్రాగునీటి సమస్యను పరిష్కరించేందుకు గ్రామ సర్పంచ్ సాయప్ప, ఉపసర్పంచ్ సి.భీమమ్మ తక్షణ చర్యలు చేపట్టారు. ఖాజీపూర్ తండా లో కొత్త మోటార్ వేసి, ఎస్సి కాలనీ లో పాడైపోయిన బోర్వెల్ మోటార్లను మరమ్మతులు చేయించి, నిలిచిపోయిన నీటి సరఫరాను పునరుద్ధరించారు. కొన్ని రోజులుగా నీటి కొరతతో ఇబ్బందులు పడుతున్న గ్రామ ప్రజలకు ఈ చర్యతో ఉపశమనం లభించింది .మోటార్ల మరమ్మతులతో పాటు పైపులైన్ లోపాలను కూడా సరిచేసి, ప్రతి ఇంటికి సమయానికి త్రాగునీరు అందేలా చర్యలు తీసుకున్నారు. గ్రామ ప్రజలు సర్పంచ్, ఉపసర్పంచ్ వార్డు సభ్యులను అభినందిస్తూ సమస్యలను వెంటనే పరిష్కరించడం అభినందనీయమని పేర్కొన్నారు.ప్రజల అవసరాలను గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవడం అభివృద్ధి పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనమని తెలిపారు. పంచాయతీ కార్యదర్శి యండి.షాజిల్, ఖాజా, లాలప్ప, సి.చంద్రప్ప, బీములు, నార్యనాయక్, సి.చంద్రప్ప, పి.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మారెమ్మ అవ్వ గుడి నిర్మాణానికి భూమి పూజ

మల్దకల్ ఫిబ్రవరి 19 (జనంసాక్షి)
మండల పరిధిలోనిపెద్దపల్లి గ్రామంలో గురువారం నూతనంగా నిర్మిస్తున్న మారెమ్మ అవ్వ గుడి నిర్మాణానికి గ్రామసర్పంచ్ అల్వాల శిరీష రాజశేఖర్ రెడ్డిభూమి పూజ చేసి గ్రామస్తులు సమక్షంలో పూజలు చేసిప్రారంభించారు.సర్పంచ్ శిరీష రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతు పెద్దపల్లి గ్రామం సురక్షంగా ఉండాలని, రైతన్నలకు పంటలు పండాలని,గ్రామం లో అందరుఆయు ఆరోగ్యల తో బాగుండాలని,దుష్ట శక్తులనుండి కాపాడాలని ఆ మారెమ్మ అవ్వను వేడుకుంటు, గ్రామంను ఆదర్శ గ్రామంగా చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్,వార్డు సభ్యులు,గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.






## వైస్ చైర్మన్ నరేష్ గౌడ్‌కు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘన సన్మానం

మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 19 (జనం సాక్షి): మెదక్ మున్సిపల్ వైస్ చైర్మన్ గా ఎన్నికైన మెదక్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దొంతి నరేష్ గౌడ్‌ను గురువారం మెదక్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానిం చారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పట్టాల పంపిణీ, ఇతర కార్యక్రమాలలో చేసిన కృషిని జర్నలిస్టులు కొనియాడారు. రానున్న రోజుల్లో సైతం నరేష్ గౌడ్ పట్టణ ప్రజలతో పాటు ఇటు జర్నలిస్టుల సంక్షేమానికి కోసం కూడా కృషి చేయాలని కోరారు. జర్నలిస్టుల సంక్షేమానికి అనునిత్యం కృషి చేస్తానని మున్సిపల్ వైస్ చైర్మన్ నరేష్ గౌడ్ అన్నారు. తాను ఏ పదవిలో ఉన్నప్పటికీ జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టియూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు శంకర్ దయాల్ చారి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు నాగరాజు, జర్నలిస్టులు కామాటి కిషన్, సురేంద్ర రెడ్డి ప్రకాష్, కె. రామకృష్ణ, గోపాల్ గౌడ్, లక్ష్మణ్, శ్యామ్, రాము, సంగమేశ్వర్ లతో పాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## వార్డు కౌన్సిలర్లను ఘనంగా సన్మానించిన గుండంబావి ఆలయ కమిటీ సభ్యులు



**సదాశివపేట:** పట్టణంలోని గుండం బావి శ్రీజానకి రఘునాథ దేవాలయ ఆలయ కమిటీ భక్తబృందం వారి ఆధ్వర్యంలో 12వ వార్డు కౌన్సిలర్ పులి మామిడి మమత రాజు, 22వ వార్డు కౌన్సిలర్ గారెల గౌరీదేవి తుల్జారామ్ దంపతులను ఘనంగా సన్మానించారు. ఇట్టి సందర్భంగా 22 వ వార్డు కౌన్సిలర్ తుల్జారాం మాట్లాడుతూ మొదటగా వార్డు ప్రజలందరికి ధన్యవాదములు తెలియజేశారు. అదేవిధంగా రానున్న రోజులలో ఈ గుడిని గాని, 22వ వార్డును గాని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తానని కాంగ్రెస్ పార్టీ అందించే ఫలాలను అందరికి అందేలా కష్టపడి పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఆలయ కమిటీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

## సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల ఆకస్మిక తనిఖీ

వెల్దండ ఫిబ్రవరి 19 (జనంసాక్షి) : నాగర్ కర్నూలు జిల్లా వెల్దండ మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను తాసిల్దార్ భీష్మ కార్తీక్, గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ లు కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గురువారం పాఠశాలను సందర్శించిన ఆయన విద్యార్థినిలతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల కోసం తయారుచేసిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. మెనూ ప్రకారం పౌష్టికాహారాన్ని అందించాలని సిబ్బందికి సూచించారు. భోజన నాణ్యత విషయంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థినులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని లేకపోతే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ మహమ్మద్ అలీ, రెవిన్యూ ఇన్స్పెక్టర్ శంకర్ నాయక్, నాయకులు ముదిగొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఆయిల్‌పామ్ సాగు చేయండి లాభాలు పొందండి

మల్దకల్ ఫిబ్రవరి 19 (జనంసాక్షి) మండలం విఠలాపురం రైతు వేదికలో గురువారం ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు.తెలంగాణ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో హార్టికల్చర్ ఆఫీసర్ రాజశేఖర్ హాజరు కాగా,ఈ సదస్సు గ్రామ సర్పంచ్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూప్రభుత్వం పూర్తి స్థాయిలో ప్రోత్సాహకాలు అందిస్తున్నందున, రైతులు సంప్రదాయ పంటల నుండి ఆయిల్ పామ్ సాగు వైపు మళ్లాలని పిలుపునిచ్చారు. సాగులో మెళకువలుప్రభుత్వ మద్దతు గురించి వివరించారు. ప్రభుత్వం అధిక సబ్సిడీలతో పాటు గ్యారెంటీ ధరను కల్పిస్తోందని,తద్వారా దళారుల ప్రమేయం లేకుండా లాభాలు నేరుగా



రైతులకే అందుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి రాజశేఖర్, ఫీల్డ్ ఆఫీసర్ ముద్దాదాని మంజునాథ్ యాదవ్,హెచ్ ఈవో మెగారెడ్డి,ఏఈ ఓ భాస్కర్,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డుల కోసం చేనేత

**కళాకారుల నుండి దరఖాస్తులకు ఆహ్వానం**
**-జిల్లా చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకులు గోవిందయ్య**

గద్వాల నడిగడ్డ,ఫిబ్రవరి 19 (జనం సాక్షి) శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డ్-2026 కోసం చేనేత కళాకారుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా చేనేత,జౌళి శాఖ సహాయ సంచాలకులు గోవిందయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ పేరిట నైపుణ్యం కలిగిన చేనేత కళాకారులకు పురస్కారాలను అందించడం జరుగుతుందని తెలిపారు. పోచంపల్లి ఇక్కత్,డ్రెస్,జనరల్ వెరైటీస్,నారాయణపేట,గద్వాల చీరల నేత పని రకాల్లో నైపుణ్యం కలిగిన కళాకారులు ఈ పురస్కారాలకు అర్హులని చెప్పారు. వీవింగ్ కేటగిరీలో 2025 డిసెంబర్ 31 నాటికి 30 సంవత్సరాల వయస్సు నిండి,వృత్తిలో పదేళ్ల అనుభవం కలిగిన వారు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. డిజైనింగ్ కేటగిరీలో 2025 డిసెంబర్ 31 నాటికి 25 సంవత్సరాల వయస్సు నిండి, వృత్తిలో ఐదేళ్ల కనీసం అనుభవం ఉండాలన్నారు.

దరఖాస్తుతో పాటు, కళాకారులు తయారు చేసిన పూర్తి వస్త్రమును శాంపిల్ గా గద్వాలలోని ఐడి ఓసి లో ఉన్న చేనేత మరియు జౌళి శాఖ కార్యాలయంలో సమర్పించాలన్నారు. ఇందులో విజేతలైన చేనేత కళాకారులకు రూ. 25,000/- ల నగదు పురస్కారము, ప్రశంశా పత్రము, మెమెంటోతో పాటుగా శాలువాతో సత్కారం మొదలగునవి బహుకరించబడుతాయని తెలిపారు.ఎంపికకు దరఖాస్తు చేసుకున్న డిజైన్ ను గతములో ఎవరూ కూడా తయారు చేసి ఉండకూడదని స్పష్టం చేశారు.నమూనా కొరకు పంపించు వస్త్రము పూర్తిగా ఉండాలనన్నారు. నమూనాగా పంపే వస్త్రము అమ్మకం చేయరాదని,తయారు చేసిన వస్త్రము లేదా డిజైన్ తానే స్వయంగా రూపొందించినట్లుగా స్వీయ ధృవీకరణ పత్రము సమర్పించాల్సి ఉంటుందన్నారు. దరఖాస్తు ఫారాలు తమ కార్యాలయంలో లభిస్తాయని, మార్చి 31 లోగా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.వచ్చిన దరఖాస్తులను పరిశీలించిన అనంతరం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో నియమించబడ్డ అవార్డు ఎంపిక కమిటీకి ప్రతిపాదనలుగా పంపించడం జరుగుతుందన్నారు. పురస్కారాలకు ఎంపికైన నమూనాలు అవార్డు ప్రధానం చేసిన తర్వాత సంబంధిత చేనేత కళాకారులకు పోస్టు ద్వారా తిరిగి పంపించనున్నట్లు వివరించారు.

# అంతర్గత మార్కుల పరిశీలనకు ప్రత్యేక బృందం



మద్దూరు ఫిబ్రవరి 19 (జనం సాక్షి) మద్దూర్ మున్సిపాలిటీ పరిధిలోని రెనివట్ల గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థుల అంతర్గత మార్కుల పరిశీలనకు గురువారం పాఠశాలకు ప్రత్యేక బృందం రావడం జరిగింది. ఈ బృందంలో మద్దూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధనోపా ధ్యాయురాలు సవిత, ఉపాధ్యాయులు సూర్య ప్రకాష్, రవి కుమార్, యశ్వంత్ లు హాజరై ప్రతి విద్యార్థి యొక్క మార్కులు పరిశీలించి సంతృప్తి వ్యక్త పరిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యులు రాజు నాయక్, వీరయ్య, బాలరాజ్, బ్రహ్మయ్య, సాయి కుమార్, భాను ప్రకాష్, రాజేష్, కృష్ణయ్యలు పాల్గొన్నారు.

# మహిళ సమాఖ్య భవనానికి భూమి పూజ

ఊర్కొండ ఫిబ్రవరి 19,( జనం సాక్షి) ; మండలంలోని ఇప్ప పహాడ్ గ్రామంలో ప్రభుత్వం నుండి విడుదలైన 10 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న గ్రామ మహిళా సమాఖ్య భవనానికి గురువారం రోజు గ్రామ సర్పంచ్ సునీత రాజశేఖర్ రెడ్డి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దుబ్బ భాగ్యరాణి శివ, పంచాయతీ సెక్రెటరీ పద్మ, ఏఈ మహేందర్, మాజీ సర్పంచ్ వనజ బాలస్వామి, వార్డు సభ్యులు కొమ్ముగోని వెంకటయ్య గౌడ్, అల్లాడి శేఖర్, దుబ్బ పుష్పలత ,దుబ్బ మల్లేష్ రాములు, రాజు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు



నంగునూర్ ఫిబ్రవరి 19, (జనం సాక్షి) నంగునూరు మండలం వ్యాప్తంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు హిందు వాహిని , శివాజీ యూత్ సభ్యులు, యువత ఘనంగా నిర్వహించారు. గురువారం రోజు మండలంలోని నంగునూరు, నర్మేట తిమ్మాయపల్లి , మగ్దంపూర్ గ్రామాల్లో వీరత్వానికి మారుపేరు నవతరానికి యువతకు స్ఫూర్తి ఛత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతి సందర్భంగా ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు నిర్వహించారు. శివాజీ జయంతి వేడుకల్లో నర్మెట సర్పంచ్ స్వాతి బాబు , తిమ్మాయిపల్లి మాజీ సర్పంచ్ లతా కృష్ణ పాల్గొని శివాజీ చిత్రపటానికి పూలమాల వేసి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాయిని రవీందర్ రెడ్డి, కిషోర్, నవీన్, కిరణ్, శ్రీనివాస్, అనిల్, కృష్ణ, రాజు, స్వామి, బాలరాజు, మహేష్, కుమార్, శేఖర్, శ్రీకాంత్, పర్శరాములు, రాము, నర్సింలు, పోశెట్టి, సిద్దులు, సాయి, అంజి, రంజిత్, భీమ్, అజయ్, లక్ష్మణ్, సంతోష్, ఆనంద్, యూత్ సభ్యులు, గ్రామ యువత ప్రజలు పాల్గొన్నారు.

**గొప్ప విప్లవకారు ఛత్రపతి శివాజీ : ఆకునూరు సర్పంచ్ కొమ్ము రవి**



చేర్యాల (జనంసాక్షి) ఫిబ్రవరి 19 : ఛత్రపతి శివాజీ మహారాజ్ అంటే మనకు ఒక యుద్ధవీరుడిగా, పోరాట యోదుగా గుర్తుకువస్తారు. శివాజీ అన్ని రంగాలలో అన్ని విషయాలలో భారతీయ సామాజిక ముఖచిత్రాన్ని మార్చిన ఒక గొప్ప విప్లవకారుడు అని చేర్యాల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, ఆకునూరు సర్పంచ్ కొమ్మురవి అన్నారు. ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా ఆకునూరు గ్రామంలో శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసిన అనంతరం వారు మాట్లాడారు.

**ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి**

ఊరుకొండ ఫిబ్రవరి 19, (జనం సాక్షి) ఊరుకొండ మండలంలోని ఉరుకొండ పేట, జకినాలపల్లి గ్రామంలో శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ధర్మ పరిరక్షణ కోసం పోటుపడిన వీర యోధుడి విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అబ్దుల్ రషీద్,మాజీ సర్పంచ్ లు అనిత నాగోజీ, తలసాని అనిల్ రెడ్డి, ఉప సర్పంచులు రేపని శ్రీనివాస్, పోలే రాజశేఖర్, వార్డు సభ్యులు,యూత్ అధ్యక్షులు రామాంజనేయులు, బొల్లా నరేష్, శ్రీకాంత్, శ్రీశైలం, దశరథం, తిరుపతయ్య,రాజేందర్, ఆంజనేయులు,ప్రవీణ్ రెడ్డి, హనుమంత,శివ,బాలస్వామి,శివ,పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, శివాజీ యూత్ సభ్యులు పాల్గొన్నారు





**ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా రక్తదాన శిబిరం**

మద్దూరు ఫిబ్రవరి 19 (జనం సాక్షి) మద్దూరు మున్సిపాలిటీ కేంద్రంలోని రామాలయం దగ్గర ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని మద్దూరు యువత రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా మద్దూరు యువకులు మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ మహారాజ్? గొప్ప పోరాట యోధుడు అని కొనియాడారు. తన యుద్ధ తంత్రాలతో దేశాన్ని ఐక్యంగా ఉంచడంలో ఎంతో కృషి చేశారన్నారు. భారతీయ సామాజిక ముఖచిత్రాన్ని మార్చిన ఓ గొప్ప విప్లవకారుడిగా కూడా చరిత్రలో నిలిచిపోయారన్నారు. ఈ కార్యక్రమంలో మహంకాళి యూత్, మద్దూరు ప్రజలు, యువత పాల్గొన్నారు.

**ఘనంగా శివాజీ జయంతి వేడుకలు**



నంగునూరు, ఫిబ్రవరి 19 (జనం సాక్షి) తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నంగునూరు మండల శాఖ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. నంగునూరు మండల కేంద్రంలోని ఛత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాల అలంకరించి నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తపస్ నంగునూరు మండల శాఖ అధ్యక్షుడు కత్తుల రాంరెడ్డి మాట్లాడుతూ గత పాలకులు శివాజీ చరిత్రను దాచిపెట్టారని చెప్పారు. తపస్ మండల ఉపాధ్యక్షుడు బొజ్జ చంద్రకాంత్ మాట్లాడారు. తపస్ నంగునూరు మండల కోశాధికారి వెంకటేశం మాట్లాడుతూ ప్రపంచంలోనే అతి పురాతన నాగరికత కలిగిన దేశం భారతదేశం అని పేర్కొన్నారు. తపస్ జిల్లా నాయకులు రాగుల వీరారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తపస్ సిద్దిపేట జిల్లా కార్యవర్గంలో నంగునూరు మండలం నుండి అధికంగా తొమ్మిది మంది ఉపాధ్యాయులకు స్థానం కల్పించిన రాష్ట్ర జిల్లా కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా నాయకులు అనుముల వీరేశం, గడీల శ్రీకాంత్, పయ్యావుల జైపాల్ యాదవ్, మురళీధర్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్, పద్మావతి రాంగోపాల్ రెడ్డి, రాంగోపాల్ రెడ్డి, అనిల్ కన్యాలాల్, తిరుపతి, వంశీ, రాజు, కరుణాకర్ రెడ్డి, రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

**ఛత్రపతి శివాజీ కమిటీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ**

,చిన్న శంకరంపేట ఫిబ్రవరి 19, (జనం సాక్షి) ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా చిన్న శంకరంపేట మండలం గజగట్లపల్లి గ్రామంలో ఛత్రపతి శివాజీ కమిటీ అధ్వర్యంలో చిత్రపటానికి పాలాభిషేకం, ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





**రాజగోపాలపేట గ్రామంలో శివాజీ జయంతి వేడుకలు**

నంగునూరు ఫిబ్రవరి 19 (జనం సాక్షి) సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం రాజగోపాల్ పేట గ్రామంలో హిందు వాహిని ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన కూడలి వద్ద విగ్రహావిష్కరణ కొరకు భూమి పూజ చేసి ఛత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాల అలంకరించి నివాళులు అర్పించారు. హిందు వాహిని అధ్యక్షులు పోలోజు సాగర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చేర్యాల వాణి రాధాకృష్ణ హిందు వాహిని ఉపాధ్యక్షులు కొంక శివకుమార్ ప్రధాన కార్యదర్శి ఇటికలపల్లి శ్రీనివాస్ కోశాధికారి ఖాతా రాజశేఖర్ కార్యదర్శి పాత పరశు రాములు ప్రచార కార్యదర్శి ఆకారం స్వామి చరణ్ గౌరవ సలహాదారులు పరమాణుల మహేష్ గోవిందారం సాయికుమార్ గౌరవాధ్యక్షులు నాంపల్లి నరేష్ కార్యవర్గం సభ్యులు ఆకుపత్తిని నరసింహులు మహేష్ గౌరాయపల్లి మహేష్ తత్తరీ విద్యాసాగర్ ముంద్రాతి వెంకటేష్ ప్రవీణ్ గోవిందారం మస్తాన్ సందీప్ పరమాండ్ల మల్లేశం నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

**పసల్వాదిలో ఛత్రపతి శివాజీ విగ్రహావిష్కరణ**

సంగారెడ్డి, ఫిబ్రవరి 19 (జనం సాక్షి) మండలంలోని పసల్వాది గ్రామంలో ఛత్రపతి శివాజీ జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించారు. ప్రగతి యువజన సంఘం అధ్యక్షతన, కీర్తిశేషులు రాజ నందిని దేవి జ్ఞాపకార్థంగా పట్నం మాణిక్యం సహకారంతో, శ్రీ జ్యోతిర్ వాస్తు విద్యాపీఠం వ్యవస్థాపకులు డాక్టర్ మహేశ్వర శర్మ సిద్ధాంతి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పట్నం మాణిక్యం డిసిసిబి మాజీ వైస్ చైర్మన్ మాట్లాడుతూ.. హిందూ సామ్రాజ్యాన్ని నిర్మించిన భరతమాత వీర పుత్రుడు ఛత్రపతి శివాజీ మహా రాజ్ తన మతాన్ని కాపాడుకుంటూ పరమత సహనంతో రాజ్యాన్ని పాలించిన లౌకిక పాలకుడు, రాజనీతిజ్ఞుడు, మరాఠా సామ్రాజ్య స్థాపకుడని కొనియాడారు. తల్లి భారతావని రక్షణకై జన్మించిన రుద్రంశుడు ఆయన జననం తల్లి భవాని మాత వరం,అని అన్నారు. గ్రామ పెద్దలు యువకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.





**శివాజీ జయంతి శోభాయాత్ర సందర్భంగా బందోబస్తు**

నారాయణపేట జిల్లా బ్యూరో ఫిబ్రవరి19(జనం సాక్షి):నారాయణపేట జిల్లా కేంద్రంలో శివాజీ జయంతి శోభాయాత్ర సందర్భంగా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయబడింది అని ఈ సందర్భంగా డీఎస్పీ నల్లపు లింగయ్య, సీఐ శివశంకర్, ఎస్ఐ వెంకటేశ్వర్లు పోలీస్ అధికారులు, పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని,శోభాయాత్ర శాంతియుతంగా,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా పనిచేయాలని డీఎస్పీ సూచించారు. ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, శాంతి భద్రతలు కాపాడడంలో అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.ప్రజలు పోలీసులకు సహకరించి వేడుకలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## పాల్లేపల్లిలో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహావిష్కరణలో ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



**జడ్చర్ల, ఫిబ్రవరి 19 (జనంసాక్షి):** మండలంలోని పోల్లేపల్లి గ్రామంలో నిర్వహించిన ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో గురువారం జడ్చర్ల శాసనసభ్యులు అనిరుధ్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఆవిష్కరించి ఘన నివాళులు అర్పించారు. శివాజీ మహారాజ్ ధైర్యసాహసాలు, దేశభక్తి, పరిపాలనా నైపుణ్యం నేటి యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. సమాజంలో ఐక్యత, ధర్మ పరిరక్షణ, స్వాభిమాన భావనలను పెంపొందించడంలో శివాజీ మహారాజ్ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు.






## పేరుకు వ్యవసాయ భూమి చేసేది ఫిల్టర్ ఇసుక

రాజాపూర్, ఫిబ్రవరి 19(జనంసాక్షి) : తిరుమలాపూర్ గ్రామానికి చెందిన వ్యక్తి దుందుభి వాగుకు ఆనుకుని తన భూమి ఉండటంతో తన భూమికి కంచే ఏర్పాటు చేసి, గేటు పెట్టి తాళం వేసి దుందుభి వాగులో అక్రమ ఇసుక తయారీ ఫిల్టర్ తో ఉదయం మొత్తం మట్టి ని ఫిల్టర్ చేసి ఇసుక తయారీ చేసి, రాత్రి వేల టిప్పర్ల ద్వారా ఇసుక ను హైదరాబాద్ , జడ్చర్ల, కు, ట్రాక్టర్ల ద్వారా గ్రామాల్లోని ఇండ్ల కు తరలిస్తున్నట్లు సమాచారం. ఈ మట్టి ద్వారా ఫిల్టర్ చేసి తయారు చేసిన ఇసుక నే ఇందిరమ్మ ఇండ్ల కు వాడుతున్నారని తెలుస్తోంది. ఇలాంటి ఇసుక వాడితే ఇండ్లు త్వరగా పగుళ్ళు వచ్చి కూలిపోయే ప్రమాదం ఉందని నిపుణులు అంటున్నారు.

## ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు శుభవార్త

వనపర్తి బ్యూరో ఫిబ్రవరి 19 జనంసాక్షి


GOVERNMENT OF TELANGANA
ABSTRACT
TRANSPORT, ROADS & BUILDINGS (RH&C.A.) DEPARTMENT
ORDER
(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)
SECRETARY TO GOVERNMENT
//FORWARDED :: BY ORDER//
SECTION OFFICER



వివిధ దశల్లో నిర్మాణాలు ఉండి ఇందిరమ్మ బిల్లులు మంజూరి నిలిచిపోయిన ప్రతి ఒక్కరికి,బేస్ మెట్ లెవెల్ ఖర్చు మినహాయించి ఆ పైన వున్న నిర్మాణాలకు సంబంధించి బిల్లులు మంజూరు చేసేందుకు ప్రభుత్వం జీవో ఆర్టీ నంబర్ 96 జారీ చేసింది.దీంతో పలు దశలో ఉన్న ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలన్నింటికీ ఆయ దశలను బట్టి బిల్లులు మంజూరు అవుతాయని వనపర్తి శాసనసభ్యులు, తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. బిల్లులు మంజూరు కావడం లేదంటూ నిర్మా ణాలను నిలుపుదల చేసిన ఇందిరమ్మ లబ్ధిదారులందరూ, తిరిగి నిర్మాణాలను ప్రారంభించవచ్చునని ఆయన సూచించారు.

## బాల్క సుమన్ అరెస్ట్ అప్రజాస్వమ్యం

**భారాస యువ నాయకులు పోలే అశోక్**

వెల్దండ ఫిబ్రవరి 19 (జనంసాక్షి) : క్యాతనపల్లిలో మంత్రి వివేక్ నేరుగా ఎన్నికల ప్రక్రియను శాసిస్తూ, అధికారులపై ఒత్తిడి తేవడంతో రిటర్నింగ్ అధికారులు, పోలీసులు కాంగ్రెస్ నాయకుల ఒత్తిళ్లకు తలొగ్గి బారాస నాయకులు మాజీ ఎమ్మెల్యే, దళిత నాయకుడు బాల్క సుమన్ ను అరెస్టు చేయడం అప్రజాస్వామికమని వెల్దండ మండల కేంద్రంలో గురువారం బారాస యువ నాయకులు పోలే అశోక్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్యాతనపల్లి మున్సిపాలిటీ దౌర్జన్యంగా కైవసం చేసుకోవాలని కుట్రతోని ఈ అక్రమ అరెస్టు చేశారని, బీఆర్ఎస్ పార్టీకి స్పష్టమైన మెజారిటీ ఉన్న రేవంత్ సర్కార్ దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతుందని ఆరోపించారు. భవిష్యత్తులో అధికారంలోకి వచ్చాక దుర్మార్గాలన్నింటికీ వడ్డీతో సహా చెల్లిస్తామని అశోక్ హెచ్చరించారు.



## పేదల అనారోగ్యానికి "ఆసరా" కానీ పెన్షన్

చేర్యాల (జనంసాక్షి) ఫిబ్రవరి 19 : వైద్య ఆరోగ్య శాఖ కు అనుబంధంగా ఉన్న ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ పరిధిలో టిబి, హెచ్ఐవి,మొదలగు రకాల వ్యాధి గ్రస్తులకు ఆసరా పెన్షన్ 2016 రూపాయలు ప్రతీ నెలా 28, 29, 30తేదీలలో వచ్చేవి, కానీ ఈ నెల జనవరి నగదు ఇంత వరకూ ఇవ్వలేదు.గత కొన్ని సంవత్సరాలుగా వ్యాధి గ్రస్తులకు వారి బ్యాంకు అకౌంట్లలో ప్రభుత్వం వేస్తుంది. రాష్ట్ర స్థాయి అధికారీ(నీ) నిర్లక్ష్యం వలన జనవరి 28లేదా 30 తేదీ లలో వచ్చే పెన్షన్ ఇంత వరకూ రాకపోవడంతో వ్యాధి గ్రస్తులు తీవ్రబ్బంధులు పడుచున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆసరా పెన్షన్ దారులు పలు వ్యాధులతో బాధపడుతూ వారికి కావలసిన ఔషధాలను ఎ ఆర్ టి సెంటర్ల లో ఔషధాలు తీసుకుంటు బాధ బాధపడుతు ఎవరికీ చెప్పుకోలేక మదన పడుచున్నామని , తినటానికి ఆహారం, పండ్లు కొనటానికి తమకు ఆర్థిక శక్తి లేదని వారు వాపోయారు.




కొత్తగా ఈ డిపార్ట్మెంట్ కు వచ్చిన రాష్ట్ర స్థాయి అధికారీణి కాలయాపన చేయటం వలననే ఆసరా పెన్షన్స్ ఆలస్యం అవుతుందని, కింది స్థాయి అధికారులు, ఎ.ఆర్.టి సెంటర్ల లో సిబ్బంది వివరిస్తున్నారు. జనవరి, ఫిబ్రవరి రెండు నెలల ఆసరా అకౌంట్లో వేయాలని టీబీ, హెచ్ఐవి బాధితులు కోరుతున్నారు.

## గురుకుల బాలికల పాఠశాల సిబ్బందిపై విద్యా కమిషన్ మెంబర్ ఆగ్రహం

**విద్య కమిషన్ మెంబర్ చారాకొండ వెంకటేష్**

వెల్దండ ఫిబ్రవరి 19 (జనంసాక్షి) : నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలం తెలంగాణ గురుకుల బాలికల పాఠశాల సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ప్రతి న్యూస్ పేపర్, టీవీ ఛానల్ వచ్చిన కథనానికి స్పందించి ఆయన వెంటనే వెల్దండ మండలంలోని తెలంగాణ గురుకుల బాలికల పాఠశాలకు చేరుకొని విద్యార్థులతో సమస్యలు తెలుసుకుని విద్యార్థులు చెప్పిన విషయాలకు చలించిపోయి వెంటనే సోషల్ వెల్ఫేర్ సిబ్బంది ఆఫీసు రూమ్ కి పిలిపించుకొని తనదైన శైలిలో వార్నింగ్ ఇవ్వడం జరిగింది. మీ యొక్క పిల్లలతో ఇలాగే ప్రవర్తిస్తారా అని పాఠశాల సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్, ఉపసర్పంచ్, వార్డ్ మెంబర్లు, తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్స్‌కు ఘన సన్మానం

**రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు**

సదాశివాపేట, ఫిబ్రవరి 19 (జనం సాక్షి)
సదాశివపేట పట్టణంలో మున్సిపల్ ఎన్నికల్లో గెలుపొం దిన 5వ వార్డుకు చెందిన వాజీద్, 21 వ వార్డుకు చెందిన దుబాయ్ వాజీద్ ను తన ఆప్త మిత్రుడు బజాజ్ పవన్ కుమార్‌ను పులిమామిడి రాజు ఘనంగా శాలువాతో సన్మానించి హార్దిక శు భాకాంక్షలు తెలియ జేశారు. సందర్భంగా పులిమామిడి రాజు మాట్లాడుతూ.. ప్రజలకు అందుబాటులో ఉండి కాంగ్రెస్ పార్టీ అందించే ప్రతి ఫలాలను ప్రజలకు అందేలా చూడాలని, ఇంకా ఇందిరమ్మ ఇండ్లు కట్టుకునేవారికి దరఖాస్తులు పెట్టించాల ని వారిని కోరారు. టీసీసీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జగ్గారెడ్డి, టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి నేతృత్వంలో రాబోయే రోజుల్లో సదాశివపేట పట్టణాన్ని అన్ని కోణాల్లో అభివృద్ధి చేసుకుందామని ఈ సందర్భంగా వారికి తెలిపారు.

## చైర్ పర్సన్ ఎం. లక్ష్మి రాజు యాదవ్‌కు సన్మానం



జనం సాక్షి ఫిబ్రవరి 19 నర్సాపూర్ నర్సాపూర్ ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ఆధ్వ ర్యంలో గురువారం నర్సాపూర్ పిఏసిఎస్ కార్యాల యంలో నూతనంగా నర్సాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్‌గా ఎన్నికైన మాచునూరి లక్ష్మీ రాజు యాదవ్‌కు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా పిఏసిఎస్ డైరెక్టర్లు సీఈవోలు కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్ర మంలో పిఏసిఎస్ ఉపాధ్యక్షులు రాజీ రెడ్డి, డైరెక్టర్స్ కమ్మరి కృపాచారి, ఇంద్రసేనారెడ్డి, రవి గౌడ్, బోయిని శంకరయ్య, కమ్మరి మమత నరసింహ చారి, మురళీధర్, జయరాం నాయక్, రూప్ల నాయక్ సీఈవో వెంకట స్వామి గౌడ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గొల్లపల్లి చీర్కపల్లి రిజర్వాయర్ ప్రతిపాదన విరమించుకోవాలని వినతి



రేవల్లి, ఫిబ్రవరి 19 (జనంసాక్షి)
గొల్లపల్లి చీర్కపల్లి రిజర్వాయర్ వ్యతిరేక అఖిలపక్ష నాయకులు గురువారం వనపర్తి జిల్లా చీఫ్ ఇంజనీర్ ను కలిసి గొల్లపల్లి చీర్కపల్లి రిజర్వాయర్ ను ఉపసంహరించుకోవాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రిజర్వాయర్ ద్వారా రెండు గ్రామాల గొల్లపల్లి, చీర్కపల్లి పూర్తిగా ముంపుకు గురై వ్యవసాయ భూములు, పాడిపంటలు కోల్పోయి నిరాశ్రయులు అవుతారని అదేవిధంగా రిజర్వాయర్ కు చుట్టుపక్కల గ్రామాలైన చెన్నారం, కేశంపేట, కేశంపేట తండా, తల్పునూర్, తల్పునూర్ తండా, రేవల్లి గ్రామాల రైతులు వ్యవసాయ భూములకు తీవ్రమైన నష్టం వాటిల్లుతుందని అన్నారు. అదేవిధంగా రెండు గ్రామాల రైతులు దాదాపుగా 1252 ఎకరాల భూమి వ్యవసాయానికి అనుకూలంగా ఉండే భూమిని రైతులు కోల్పోయి నిరాశ్రయులుగా మిగిలిపోతారని అన్నారు. ఈ ప్రతిపాదనను గతంలో చెన్నారం, గొల్లపల్లి, చీర్కపల్లి, తల్పునూర్, రేవల్లి గ్రామాల మాజీ సర్పంచులు, ప్రజాప్రతినిధులు, రైతులు రిజర్వాయర్ వల్ల కలిగే నష్టం దృష్టిలో పెట్టుకొని గత ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని గుర్తు చేశారు. అయితే సెప్టెంబర్, 2 2018 న ఆ నిర్ణయాన్ని గత ప్రభుత్వం రైతులు ప్రజా శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని ఆ నిర్ణయాన్ని ఉపసంహరించుకున్నట్లు తెలియజేశారు. కానీ 2023 సంవత్సరంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 2025 సంవత్సరంలో మళ్లీ రిజర్వాయర్ ప్రతిపాదనను తీసుకొని వచ్చి ఇరిగేషన్ అధికారులకు ప్రతిపాదనలు పంపడం జరిగింది. ఈ మధ్యకాలంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అసెంబ్లీలో రిజర్వాయర్ గురించి ప్రస్తావించడంతో ఆయా గ్రామాల ప్రజలు భూములు కోల్పోతామని భయాందోళనలకు గురి అవుతున్నారు. ఈ రిజర్వాయర్ కు ప్రత్యామ్నాయంగా ఏదుల మండలంలోని పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులో భాగమైన ఏదుల జలాశయం ఇప్పటికే చీర్కపల్లి శివారులో ఉంది. ఇప్పుడు గొల్లపల్లి చీర్కపల్లి గ్రామంలో రిజర్వాయర్ ఏర్పాటు చేయడం వల్ల గొల్లపల్లి చీర్కపల్లి గ్రామాలలో తక్కువ భూసేకరణతో ఏదుల జలాశయం యొక్క అప్టేక్ స్ట్రక్చర్ (ఓటీ) ద్వారా కొన్ని కిలోమీటర్ల మేర కాలువ తవ్వితే 100 అడుగుల దూరంలో ఉన్న డి5 కెనాల్ కు, అలాగే డి.8 కెనాల్ కు, బుద్ధారం బ్రాంచ్ కెనాల్ కు ఘనప సముద్రం వరకు కాలువ ద్వారా సాగునీటిని అందించవచ్చని అన్నారు. దీనివల్ల నష్టం తగ్గుతుంది వనపర్తి, కొల్లాపూర్ నియోజక వర్గాల రైతులకు తగినంత సాగునీరు అందించవచ్చని అన్నారు. గొల్లపల్లి జలాశయాన్ని నిర్మిస్తే 6 గ్రామాల రైతుల భూములు కోల్పోయి రెండు గ్రామాలు కొత్త పునరావువాసం ఏర్పాటు చేయవలసి వస్తుందని అన్నారు. కావున పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులో భాగమైన ఏదుల శ్రీ ఎర్రగట్టు వీరాంజనేయ స్వామి రిజర్వాయర్ ను పూర్తి చేసి వనపర్తి, కొల్లాపూర్ నియోజకవర్గాలకు సాగునీరు అందించాలని అఖిలపక్ష నాయకులు గత 50 రోజుల నుండి నిరసన దీక్షలు చేస్తున్నామని తెలియజేశారు. అయినా స్థానిక కలెక్టర్ ప్రభుత్వ అధికారుల నుండి ఎలాంటి స్పందన లేనందని అన్నారు.

# ఫోరం ఫర్ ఫిజికల్ సైన్స్ టీచర్స్ టాలెంట్ టెస్ట్ మొదటి స్థానం సాధించిన వీరన్నపేట విద్యార్థి

**- జిల్లా స్థాయి పోటీ పరీక్షకు అర్హత సాధించిన ఎండి.జుబేర్ - అభినందించిన ఎంఈఓ బైర నరేందర్, ఉపాధ్యాయులు**



చేర్యాల (జనంసాక్షి) ఫిబ్రవరి 19 : రెక్కాడితే డొక్కాడని కుటుంబంలో పుట్టి చదువులో, క్రికెట్ ఆటలోఎంతో టాలెంట్ ఉండి వీరన్నపేట గ్రామంలో క్రికెట్ ఆటను యువతకు ఇష్టం ఏర్పడేలా చేసిన వ్యక్తికి పేదరికం అడ్డు రావడంతో చదువు, ఆటను మధ్యలోనే వదిలేసి బ్రతుకుతెరువు కోసం దుబాయ్ వెళ్లి ఎంతో కష్టపడి తన కన్నవారు తన కళలకు సహకారం అందివ్వలేక ఎంతో ఇబ్బందిపడిన తను కన్నవారికి ఎలాంటి ఇబ్బందులు రాకూడదని వారి కళల కోసం నిరంతరం కష్టపడుతున్న వీరన్నపేట వాసి మొహమ్మద్ అన్వర్. అన్వర్ కష్టపడుతున్న తీరు తెలుసుకొని తన కొడుకు ఎండి జుబేర్ ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ అన్ని రంగాలలో తన ప్రతిభను కనపరుస్తున్నాడు. ఫోరం ఫర్ ఫిజికల్ సైన్స్ టీచర్స్ టాలెంట్ టెస్ట్ మొదటి నిర్వహించిన టాలెంట్ టెస్ట్ లో మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించి జిల్లా స్థాయి పోటీ పరీక్షకు అర్హత సాధించాడు. ఇంతకు మునుపు పలు పోటీ పరీక్షలలో ఉపాధ్యాయుల సహకారంతో ఉత్తమ ప్రతిభ కనబరిచి పలువురు ప్రశంసలు అందుకున్నారు. ఈ సందర్భంగా ఎండి అన్వర్ తన కొడుకు సహకరిస్తున్న ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు.



## తపస్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

మల్దకల్ ఫిబ్రవరి 19 (జనంసాక్షి) మండల కేంద్రంలోనిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం తపస్సు డైరీ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. మండల విద్యాధికారి జి సురేష్, జిహెచ్ఎం నరేష్,తపస్ మండల అధ్యక్షులు మల్లేష్,ప్రధాన కార్యదర్శి సుంకన్న,రాజేశ్వర్ రెడ్డి,క్రాంతి కుమార్, జాకీర్ హుస్సేన్, భాస్కర్, వీరన్నపాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక గ్రీవెన్స్ డే

**- జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్**

గద్వాల నడిగడ్డ,ఫిబ్రవరి 19 (జనం సాక్షి); జిల్లాలోని దివ్యాంగుల సమస్యలను సమగ్రంగా పరిష్కరించేందుకు ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ సేవలు,వివిధ సంక్షేమ పథకాలు, పెన్షన్లు,ఉపకరణాలు, సర్టిఫికెట్లు, యూడీఐడి కార్డులు వంటి అంశాల్లో దివ్యాంగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఈ నెల 3వ శనివారం ఉదయం 11:00 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంట వరకు కలెక్టర్ కార్యాలయంలోని ఐ డి ఓ సి హాల్లో ప్రత్యేక గ్రీవెన్స్ చేపడుతున్నట్లు పేర్కొన్నారు. సంబంధిత శాఖల అధికారులు హాజరై దివ్యాంగులకు అవసరమైన సేవలు అందజేస్తారు. ప్రస్తుతం ప్రజావాణి కార్యక్రమంలో దివ్యాంగుల ఫిర్యాదులు స్వీకరించి పరిష్కరిస్తున్నప్పటికీ వారి యొక్క అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక గ్రీవెన్స్ అవసరమని భావించి నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు తెలిపారు. జిల్లాలోని దివ్యాంగులు నిర్దేశిత తేదీల్లో ఈ ప్రత్యేక గ్రీవెన్స్ ను సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని కలెక్టర్ కోరారు.

## యూరియా బుకింగ్ యాప్‌పై రైతులకు అవగాహన



మెదక్ / కొల్చారం, ఫిబ్రవరి 19 (జనం సాక్షి): కొల్చారం మండల పరిధిలోని పోతంశెట్టిపల్లి రైతు వేదికలో జిల్లా వ్యవసాయ అధికారి చే గురువారం యూరియా బుకింగ్ యాప్ గురించి రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి గారు దేవ్ కుమార్, టెక్నికల్ ఏవో హర్ష, మండల అగ్రి కల్చర్ ఆఫీసర్ శ్వేతకుమారి, పోతంశెట్టిపల్లి క్లస్టర్ నిరోషా, పోతంశెట్టిపల్లి సర్పంచ్ పాతూరి దయాకర్ గౌడ్, ఉప సర్పంచ్ గుండు నాని, గ్రామ పెద్దలు రైతులు పాల్గొన్నారు.

## పోలీసుల ఆధ్వర్యంలో రేబర్తిలో కనువిప్పు అవగాహన



చేర్యాల (జనంసాక్షి) ఫిబ్రవరి 19 : రేబర్తి గ్రామంలో మద్దూరు పోలీసుల ఆధ్వర్యంలో బుధవారం రాత్రి కనువిప్పు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామస్తులకు చట్టాలపై అవగాహన కల్పించడం, నేరాల నియంత్రణే ధ్యేయంగా ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మద్దూరు ఎఎస్ఐ సదాశివరావు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాలు, వేధింపులు, ఇతర సామాజిక రుగ్మతల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా ప్రజలు గుర్తు తెలియని వ్యక్తులకు ఓటీపీలు చెప్పవద్దని, అనుమానాస్పద లింకులను ఎప్పుడు క్లిక్ చేయవద్దని సూచించారు. ఈ దేశ భవిష్యత్ యువత చేతుల్లో ఉంది అలాంటి యువత నేడు గంజాయి, మత్తు పదార్థాలకు అలవాటు పడి వారి భవిషత్, వారి కుటుంబ భవిష్యత్తుని నాశనం చేస్తున్నారని తెలిపారు. గ్రామంలో ఎవరైనా విక్రయిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. మహిళల కోసం రక్షణ చట్టాలు, షీ టీమ్స్ సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఏదైనా ఆపద సమయంలో తక్షణమే 100 నంబర్‌కు ఫోన్ చేసి పోలీసుల సహాయం పొందాలని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు,నియమాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజా ప్రతినిధులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్





మెదక్ / కొల్చారం, ఫిబ్రవరి 19 (జనం సాక్షి): కొల్చారం మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో పూర్తి అయిన ఇందిరమ్మ ఇల్లు లతా సంతోష్ యాదవుల ఆహ్వానం మేరకు టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి గురువారం హాజరై ఇబ్బంది కత్తిరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంటి యజమాని లత సంతోష్ యాదవులు కాంగ్రెస్ పార్టీ నియో జకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజి రెడ్డిని ఘనంగా శాలోతో సన్మానించారు. కార్యక్రమంలో కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేశం గౌడ్, చిన్న గణపురం సర్పంచ్ మధుసూదన్ రెడ్డి, అంసన్పల్లి మాజీ సర్పంచ్ మన్నే శ్రీనివాస్, నైన్ జలాల్పూర్ సర్పంచ్ దేవి సింగ్, రంగంపేట గ్రామ శాఖ అధ్యక్షులు గొండా కృష్ణ, కిష్టాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ వార్డు సభ్యులు మల్లేష్ యాదవ్ నవీన్, మ లికేశేకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రవీణ్ వెంకట్, వెంకటేష్ గౌడ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు తళారి దుర్గేష్, కోట శ్రావణ్, చిన్న రాయన్న, వెంకట్ నర్సింలు, చిలుక ప్రభాకర్, నాగం రమేష్, కొంగోడు లక్ష్మయ్య, పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంపూర్ణత అభియాన్‌లో వంద శాతం లక్ష్యాలను సాధించాలి

**- అస్పిరేషనల్ ప్రోగ్రాం**

**సెంట్రల్ ప్రభారీ ఆఫీసర్ మానస గంగోత్రి కాట**



గద్వాల నడిగడ్డ,ఫిబ్రవరి 19 (జనం సాక్షి) సంపూర్ణత అభియాన్ లో నిర్దేశించిన లక్ష్యాలను వంద శాతం పూర్తి చేసేలా సంబంధిత శాఖల అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని అస్పిరేషనల్ ప్రోగ్రాం సెంట్రల్ ప్రభారీ ఆఫీసర్ మానస గంగోత్రి కాట అన్నారు. నీతి ఆయోగ్ సౌజన్యంతో నిర్వహిస్తున్న ఆస్పిరేషనల్ ప్రోగ్రాం కు గట్టు మండలం ఎంపికైన నేపథ్యంలో గురువారం ప్రోగ్రాం సెంట్రల్ ప్రభారి ఆఫీసర్ మానస గంగోత్రి కాట జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ తో కలిసి గట్టు మండలంలోని వివిధ గ్రామాల్లో పర్యటి ంచారు. గట్టు మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల విద్యాలయం సమావేశపు మందిరంలో పలువురు జిల్లా, బ్లాక్ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ప్రోగ్రామ్ సెంట్రల్ ప్రభారి అధికారి మానస గంగోత్రి కాట మాట్లాడుతూ ప్రోగ్రాంలో భాగంగా సంపూర్ణత అభియాన్ 2.0 కార్యక్రమం జనవరి 28న ప్రారం భించడం జరిగిందని ఏప్రిల్ 14 వరకు కొనసాగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ మాట్లాడుతూ గతేడాది ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రాంలో చూపిన ప్రతిభకు జాతీయ స్థాయిలో ఐదు, దక్షిణ భారతదేశ స్థాయిలో రెండో స్థానం సాధించినట్లు చెప్పారు. అనంతరం సంపూర్ణత అభియాన్ 2.0 కు సంబంధించిన గోడపత్రికలను అధికారులు విడుదల చేశారు. అలాగే జేఈఈ మెయిన్స్ కు అర్హత సాధించిన ఇంటర్ గురుకుల విద్యార్థులను సన్మానించారు. అంతకుముందు సెంట్రల్ ప్రభారి ఆఫీసర్ మానస గంగోత్రి జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ తో కలిసి ఆలూరు గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పలు తరగతుల విద్యార్థులతో మాట్లాడారు. అసంపూర్తిగా ఉన్న ప్రహరీ నిర్మాణ పనులు వేగవంతం చేయాలన్నారు. పెంచికలపాడు గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి అక్కడి చిన్నారులకు, గర్భిణీ, బాలింతలకు అందజేసే పౌష్టికాహారంను తనిఖీ చేశారు. చిన్నారుల బరువు, ఎత్తు ప్రతినెల క్రమం తప్పకుండా కొలిచి నిర్దేశిత యాప్ లో, పిల్లల పెరుగుదల పర్యవేక్షణ కార్డులో వివరాలను నమోదు చేయాలన్నారు. లబ్ధిదారులకు ఇంటికి ఇచ్చే గుడ్లు సకాలంలో అందజేయాలని, ఇంటి వద్ద సరైన పౌష్టికాహారం తీసుకునేలా గర్భిణీలు, బాలింతలకు అవగాహన కల్పించాలన్నారు. గట్టు మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థులతో మాట్లాడారు. శిక్షణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు 13 ల్యాప్టాప్స్ అందజేశారు. చివరగా ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రామ్ సెంట్రల్ ప్రభారి అధికారి మానస గంగోత్రి గట్టు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి పలు విభాగాలను తనిఖీ చేశారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, జిల్లా విద్యాశాఖ అధికారిని విజయలక్ష్మి, డిడబ్ల్యుఓ సునంద, డిఎంహెచ్వో సంధ్య కిరణ్మయి, పంచాయతీరాజ్ డిఇ లక్ష్మణ్, గట్టు మండల తహసిల్దార్ విజయ్ కుమార్, ఎంపీడీవో చెన్న య్య, ఎంఈఓ వెంకటేశ్వర్లు, మండల అధికారులు, ఆయా విద్యాసంస్థల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.